నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 26-1-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2020 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక: 150 పేజీలు: 4 వెల: రూ.1/-

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం : డీజీపీ మహేందర్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 25: రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసుశాఖ పని చేస్తున్నదని డీజీపీ మహేందర్ రెడ్డి అన్నారు. సంపద పెరగాలంటే శాంతిభద్రతలు చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

నేను సైతం కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఏర్పాటు చేసిన 2058 సీసీ కెమెరాలను గచ్చిబౌలి లోని పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం డీజీపీ ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో పటిష్ఠ పోలీసు వ్యవస్థ ఉందని అందుకే అంతర్జాతీయ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు హైదరాబాద్‌ను ఎంచుకుంటున్నాయని చెప్పారు.

హైదరాబాద్ ఐటీ హబ్ దేశానికే తలమానికంగా ఉందన్నారు. సాంకేతిక వినియోగంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్‌గా ఉందని ఆయన పేర్కొన్నారు. నగరంలో ఏర్పాటు చేసే సీసీకెమెరాలను జియోట్యాగింగ్ చేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తామన్నారు. హైదరాబాద్‌లో 10 లక్షల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని డీజీపీ స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసుశాఖ బలోపేతానికి భారీగా నిధులు కేటాయిస్తున్నదని చెప్పారు. సిబ్బంది అంకితభావంతో పనిచేసి పోలీసుశాఖలకు మరింత మంచిపేరు తేవాలని సూచించారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణకు మరింత వ్యూహాత్మకంగా పనిచేయాలన్నారు. పోలీసులకు సహకరిస్తున్న ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

రెండు బస్సుల మధ్య ఇరుక్కున్న బైక్: బ్యాంక్ ఉద్యోగి మృతి

హైదరాబాద్,జనవరి25(ఆర్ఎన్ఎ): నగర శివార్లలోని పటాన్‌చెరులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు ఆర్టీసీ బస్సుల మధ్య ఓ బైక్ ఇరుక్కుంది. దీంతో బైకుపై వెళ్తున్న వ్యక్తి మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడిని ప్రతాప్‌గా గుర్తించారు. ఆయన ఐసీఐసీఐ బ్యాంక్ ఉద్యోగి అని, ఇస్నాపూర్ శాఖలో డిప్యూటీ బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేస్తున్నారని తెలిఏ ారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఓటు నమోదు చేయించుకుందాం

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కెటిఆర్ ట్వీట్

హైదరాబాద్,జనవరి25(ఆర్ఎన్ఎ): జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. ఓటు అనే ఆయుధంతో నవ సమాజాన్ని నిర్మిద్దాం. భవిష్యత్ ఎలా ఉండాలో నిర్ణయించుకునే శక్తి ఓటు ద్వారా లభిస్తోంది. ఉదాసీనతను వదిలి ఓటనే ఆయుధాన్ని వినియోగించు కుందాం. ఓటు వేయడం ద్వారా అసలైన ప్రజాస్వామ్య దేశాన్ని నిర్మిద్దాం. మనమంతా ఓటేసి నవ సమాజానికి పూలబాటలు పరుద్దాం అని మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు.

దేశంలో తగ్గుతున్న కరోనా కేసుల సంఖ్య

గత24 గంటల్లో 131 మంది మృతి

కొనసాగుతున్న వ్యాక్సినేషన్

న్యూఢిల్లీ,జనవరి25(ఆర్ఎన్ఎ): భారత్‌లో కరోనా పాజిటివ్ కేసులు మళ్లీ తగ్గాయి.. గత బులెటిన్‌లో దాదాపు 15 వేలకు చేరువగా కొత్త కేసులు నమోదు కాగా.. కేంద్ర ఆరోగ్యశాఖ విడుదల చేసిన జాతా కరోనా బులెటిన్ ప్రకారం.. గత 24 గంటల్లో 13,203 పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి.. మరో 131 మంది కరోనాతో మృతిచెందగా... ఇదే సమయం లో 13,298 మంది పూర్తిస్థాయిలో కోలుకున్నారు.. దీంతో.. మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 1,06,67,736కు చేరగా.. ఇప్పటి వరకు 1,03,30,084 కరోనాబారిన పడి పూర్తిస్థాయిలో కోలుకున్నారు.. మృతుల సంఖ్య 1,53,470కు పెరిగింది.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1,84,182 యాక్టివ్ కేసులు ఉన్నట్టు ప్రభుత్వం కరోనా బులెటిన్‌లో పేర్కొంది.. ఇక, దేశవ్యాప్తంగా కోవిడ్ వ్యాక్సినేషన్ పక్రియ కొనసాగుతుండగా.. ఇప్పటి వరకు 16,15,504 మంది వ్యాక్సిన్ పూర్తి చేసినట్టు ఆరోగ్యశాఖ ప్రకటించింది. మరోవైపు ఆదివారం రోజు 5,70,246 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించామని.. ఇప్పటి వరకు నిర్వహించిన టెస్ట్‌ల సంఖ్య 19,23,37,117కు చేరినట్టు ఐసీఎంఆర్ ప్రకటించింది. అదేవిధంగా కరోనా వ్యాక్సినేషన్‌లో భాగంగా 16,15,504 మందికి టీకా వంపిణీ చేశామని వెల్లడించింది. దేశంలో కరోనా వ్యాప్తి కట్టడిలోనే ఉంది. కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వం ఆదివారం నాటికి 16,15,504 మందికి టీకాలు పంపిణీ చేసింది. జనవరి 16న ప్రారంభమైన ఈ కార్యక్రమంలో తొలివిడతలో పారిశుద్ధ్య కార్మికులు, కిందిస్థాయి వైద్య సిబ్బందికి టీకాలు వేస్తున్నారు.

నేటి గణతంత్ర దినోత్సవాన ప్రత్యేక రోజు

ప్రధాని వెంట పాల్గొననున్న ఇద్దరు బాలికలు

న్యూఢిల్లీ ,జనవరి25(ఆర్ఎన్ఎ): అమ్మాయిలు అన్నింటా ముందుంటున్నారు అనడానికి నేడు జరుగబోతున్న గణంతంత్ దినోత్సవమే సాక్ష్యం. నేడు జరిగే గణతంత్ర దినోత్సవానికి ఇద్దరు బాలికలు ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారు. ఈ ఇద్దరు బాలికలు ప్రధాని మోదీతో కలిసి బాక్సును పంచుకోనుండటం విశేషం. వీరు జనవరి 26 న రాజ్‌పథ్‌లో జరిగే కవాతులో ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి కనిపించనున్నారు. ఈ ఇద్దరిలో ఒకరిని ప్రధాని సత్కరించనున్నారు.

ఒకరు నమ్య జోషి కాగా.. మరొకరు గుర్వీన్ కౌర్. ఈ ఇద్దరూ పంజాబ్‌లోని లూధియానా జిల్లాకు చెందినవారు. ఈ అమ్మాయిలు సాధించిన పనితో వారి కుటుంబసభ్యులతోపాటు యావత్ దేశం గర్విస్తోంది. 14 ఏండ్ల వయసున్న నమ్య జోషి కంప్యూటర్ రంగంలో కొత్తదనాన్ని కనుగొనేందుకు సదా ముందుటుంది. మైండ్ క్రాఫ్ట్‌లో 100 కు పైగా అధ్యాయాలను నమ్య జోషి రచించారు. అదేవిధంగా ఇప్పటివరకు దాదాపు వేయి మందికిపైగా అధ్యాపకులు, విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. యూట్యూబ్ ఛానల్‌లో నవ్యకు చెందిన 169 వీడియోపాఠాలు ఉన్నాయి.

నవ్య జోషి కృషిని గుర్తించిన మైక్రోసాఫ్ట్ సీ ఈఓ సత్య నాదెల్ల ఎంతగానో ప్రశంసించారు. రేపటి గణతంత్ర దినోత్సవంలో నమ్య జోషిని ప్రధాని నరేంద్ర మోదీ సత్కరించనున్నారు. ప్రస్తుతం సత్పాల్ మిట్టల్ పాఠశాలలో 8 వ చదువుతున్న నమ్య జోషి తల్లి మోనికా జోషి అదే పాఠశాలలో ఐటీ విభాగానికి హెడ్‌గా ఉన్నారు. తండ్రి కునాల్ జోషికి ఐటీ వ్యాపారంలో ఉన్నారు. ఇంట్లో ఐటీ, కంప్యూటర్ టెక్నాలజీ వాతావరణం కారణంగా చిన్నప్పటి నుంచీ కంప్యూటర్లపై నమ్యకు ఆసక్తి కలిగింది. మోడల్ టౌన్ ఎక్స్‌టెన్షన్ నివాసించే గుర్వీన్ కౌర్.. బీఆర్ఎస్ నగర్‌లోని సాక్రెడ్ హార్ట్ కాన్వెంట్ స్కూల్‌లో 12 వ తరగతి చదివారు. ఇటీవల వెలువరించిన సీబీఎస్ఈ ఫలితాల్లో గుర్వీన్ కౌర్ రెండో స్థానం సాధించారు. ఈ ఘనత కారణంగా గుర్వీన్ కౌర్ ఈసారి రిపబ్లిక్ డే వేడుకల్లో ప్రధాని బాక్స్‌లో కూర్చునే అవకాశం పొందారు. గుర్వీన్ కౌర్ తండ్రి గురీందర్ పాల్ సింగ్ వృత్తిరీత్యా న్యాయవాది.

విజయవంతంగా ఆకాశ్-NG క్షిపణి పరీక్ష



శాన్‌ఫ్రాన్సిస్కో,జనవరి25(ఆర్ఎన్ఎ): ప్రముఖ వ్యాపారవేత్త ఎలోన్ మస్క్‌కు చెందిన సంస్థ స్పేస్‌ఎక్స్ కొత్త రికార్డు సృష్టించింది. ఒక్క రాకెట్‌లో 143 చిన్న ఉపగ్రహాలను ప్రయోగించిన ఘనత సాధించింది. గతంలో భారత్‌కు చెందిన ఇస్రో పేరిట ఉన్న రికార్డును స్పేస్‌ఎక్స్ బద్దలు కొట్టింది.

ఖర్చు తగ్గించే లక్ష్యంతో ప్రారంభించిన ఈ మిషన్.. క్యాబ్‌లో ప్రయాణించడం వంటిదిగా పేర్కొంటున్నారు శాస్త్రవేత్తలు. ఈ మిషన్‌కు ట్రాన్స్‌పోర్టర్-1 అని పేరు పెట్టారు. ఫ్లోరిడాలోని కేప్ కార్నివాల్ స్పేస్ ఫోర్స్ స్టేషన్ నుంచి (భారత కాలమానం ప్రకారం రాత్రి 8.31 గంటలకు) రెండు దశల ఫాల్కన్-9 రాకెట్లను ఉపగ్రహ అంతరిక్షంలోకి విజయవంతంగా పంపించారు. కేవలం 90 నిమిషాల వ్యవధిలోనే 143 చిన్న ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టి ప్రైవేటుపరంగా కొత్త ఉత్సాహాన్నిచ్చింది. ఫాల్కన్-9143 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి తీసుకెళ్లిందని స్పేస్‌ఎక్స్ తన సోషల్ మీడియా ఖాతాలో రాసింది. ఒకే మిషన్‌లో పంపిన అతి ఎక్కువ ఉపగ్రహాలు ఇవే కావడం విశేషం. దీంతో స్పేస్‌ఎక్స్ మొట్టమొదటి స్మాల్‌శాట్ రైడ్ షేర్ ప్రోగ్రాం మిషన్ విజయవంతంగా పూర్తయింది. 2017 ఫిబ్రవరి నెలలో ఇస్రో 104 ఉపగ్రహాలను ప్రయోగించింది. ఈ రికార్డును ఇప్పుడు స్పేస్‌ఎక్స్ అధిగమించింది.

అంతరిక్షంలోకి తీసుకెళ్లిన ఉపగ్రహాలలో క్యూబ్‌శాట్స్, మైక్రోసాట్స్‌తోపాటు 10 స్టార్‌లింక్ ఉపగ్రహాలు ఉన్నాయి. సుమారు 30 నిమిషాల లిఫ్ట్ ఆఫ్ తర్వాత మిషన్ ఉపగ్రహాలను అమర్చడం ప్రారంభించిందని స్పేస్‌ఎక్స్ సంస్థ వెల్లడించింది. స్పేస్‌ఎక్స్ తన స్మాల్‌శాట్ రైడ్ షేర్ ప్రోగ్రాం కింద ఈ మిషన్‌ను మొదటిసారిగా నిర్వహించింది, ఇది చిన్న ఉపగ్రహ వినియోగదారులకు స్పేస్‌ఎక్స్‌తో కక్ష్యలోకి ప్రయాణించేందుకు పేర్లను బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ప్రతి ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు స్పేస్‌ఎక్స్ కంపెనీ కిలోగ్రాముకు 15,000 డాలర్ల రుసుం వసూలు చేసినట్లు సమాచారం.

వీటి ద్వారా 2021 ఏడాది చివరికి ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు ఇంటర్నెట్ అందనుంది. ఐలవ్యూ అర్థం వచ్చేలా ఉంటుందనే ఉద్దేశంతోనే సరిగ్గా 143 శాటిలైట్లే ప్రయోగించారని తెలుస్తోంది. కేజీ బరువున్న శాటిలైట్‌ను అంతరిక్షంలో వదిలేందుకు స్పేస్ ఎక్స్ రూ.10,94,625. ఛార్జ్ చేసింది. చిన్న చిన్న దేశాలు శాటిలైట్స్‌ను తయారు చేసుకుని వాటిని ప్రయోగించే సామర్థ్యం లేకపోతే తమ ద్వారా ప్రయోగించుకోవచ్చని ఎలన్ మస్క్ చెప్పారు. దీంతో ఇప్పటి వరకూ అతి తక్కువ ధరకు అంతరిక్షంలో రాకెట్స్ ను లాంచ్ చేస్తున్న ఇస్రోకి ఇప్పుడు స్పేస్ ఎక్స్ పోటీకి వచ్చినట్లు అయ్యింది. ఇన్నాళ్లు రోదసీ ప్రాజెక్టుల్లో ముందున్న అమెరికా స్పేస్ రీసెర్చ్ సెంటర్‌ఈ నాసా స్పేస్‌ఎక్స్‌తో పోటీ పడలేకపోతోంది.

అవమానించడమే భాజపా కల్చర్

ఇంటికి పిలిచి అవమానించినట్లుంది

భాజపాపై తనదైన శైలిలో విరుచుకుపడ్డ మమత

పర్సురా,జనవరి25(ఆర్ఎన్ఎ): మరికొద్ది నెలల్లో ఎన్నికలు జరగనున్న వేళ బెంగాల్‌లో భాజపా, తృణమూల్ కాంగ్రెస్ మధ్య తీవ్ర మాటల యుద్ధం కొనసాగుతోంది. ఇటీవల నేతాజీ జయంతి వేడుకల్లో తనను అవమానపరిచ్చారంటూ ప్రధాని సమక్షంలోనే నిరసన వ్యక్తంచేసిన తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీ సోమవారం భాజపాపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 125వ జయంత్యుత్సవాల్లో జై శ్రీరాం నినాదాలు చేయడం ద్వారా ఆయన గౌరవానికి భంగం కలిగేరీతిలో వ్యవహరించడం తగదన్నారు. బెంగాల్‌కు చిహ్నాలైన వ్యక్తులను తరచూ భాజపా అవమానపరిస్తోందన్నారు. సోమవారం పర్సురాలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడిన మమత.. "ఎవరినైనా మీ ఇంటికి ఆహ్వానిస్తే.. ఆ వ్యక్తిని అవమానిస్తారా? ఇది బెంగాల్ సంస్కృతా? మన దేశ సంస్కృతా? నేతాజీని కొనియాడుతూ వారు నినాదాలు చేస్తే నేను హర్షం వ్యక్తంచేసేదాన్ని. కానీ వాళ్లు అలా చేయలేదు. ఆ కార్యక్రమానికి సంబంధంలేని నినాదాలు చేసి నన్ను కించపరిచారు. ఈ దేశ ప్రధాని ముందే నేను అవమానానికి గురయ్యాను. ఇదీ భాజపా సంస్కృతి" అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.తమ పార్టీని వీడి భాజపాలోకి వెళ్తున్న నేతలను ఉద్దేశించి మమత కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో టిక్కెట్లు రావని తెలిసే వాళ్లు పార్టీ నుంచి నిష్క్రమించారన్నారు. వాళ్లు వీడి వెళ్లిపోవడమే మంచిదని.. లేదంటే తామే బయటకు పంపేసేవాళ్లమని వ్యాఖ్యానించారు. ఇంకా ఎవరైనా వెళ్లిపోవాలనుకుంటే త్వరగా ఆ పని చేయండి అంటూ మమతా సూచించారు. శనివారం రోజున నేతాజీ జయంతి వేడుకల సందర్భంగా విక్టోరియా మెమోరియల్ వద్ద ప్రధానితో కలిసి పాల్గొన్న సభలో మమత మాట్లాడుతుండగా జనంలో కొందరు జై శ్రీరామ్ నినాదాలు చేశారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన మమత తనను అవమానపర్చారంటూ ప్రసంగించకుండానే వెళ్లిపోయిన విషయం తెలిసిందే.

కోవిడ్ వ్యాక్సిన్‌ను తీసుకున్న బిల్‌గేట్స్!

వాషింగ్టన్,జనవరి25(ఆర్ఎన్ఎ): మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచంలో మూడవ అత్యంత ధనవంతుడు బిల్ గేట్స్.. వ్యాక్సినేషన్ ప్రక్రియలో భాగంగా కొవిడ్ వ్యాక్సిన్‌ను తీసుకున్నారు. ఈ విషయాన్ని ట్విట్టర్ వేదికగా ఆయనే స్వయంగా వెల్లడించారు. 'అమెరికాలో 65ఏళ్ల వయసుగల వారిలో నేను కూడా ఉన్నాను. కొవిడ్-19 వ్యాక్సిన్ తీసుకోవడానికి నాకు అర్హత లభించింది. వ్యాక్సిన్ మొదటి డోసు తీసుకున్నాను. దీన్ని గొప్పగా ఫీల్ అవుతున్నాను' అంటూ బిల్ గేట్స్ ట్వీట్ చేశారు. అంతేకాకుండా ఈ సందర్భంగా ఆయన.. శాస్త్రవేత్తలకు, ట్రయల్స్‌లో పాల్గొన్న వలంటీర్లకు, హెల్త్ వర్కర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

పంచాయితీ ఎన్నికల స్టేకు సుప్రీం నిరాకరణ

హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం

రీషెడ్యూల్ చేసిన ఎన్నికల సంఘం

న్యూఢి,జనవరి25(ఆర్ఎన్ఎ): ఏపీ పంచాయతీ ఎన్నికలకు సుప్రీం కోర్టు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ హృషికేశ్ రాయ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం సంచలన తీర్పు వెలువరించింది. రాజ్యాంగ విచ్ఛిన్నాన్ని అంగీకరించమని ధర్మాసనం తేల్చి చెప్పింది. వ్యాక్సినేషన్ ఎన్నికలకు అడ్డంకి కానే కాదని పేర్కొంది.

ఉద్యోగ సంఘాలు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని, రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయంలో జోక్యం చేసుకోమని తెలిపింది. ఇందులో ప్రభుత్వ ఉద్యోగుల జోక్యం మంచిది కాదని, రెండు వ్యవస్థల మధ్య ఉన్న వ్యవహారంతో మీకేం సంబంధమని ఘాటుగా వ్యాఖ్యానించింది. దేశంలో ఎక్కడా ఎన్నికలు జరగట్లేదా అన్న ధర్మాసనం.. ఎన్నికలు రాజ్యాంగ పక్రియలో భాగమని పేర్కొంది. కరోనా ఉన్నప్పుడు ఎన్నికలు కావాలని కోరిన విషయాన్ని జస్టిస్ కౌల్ ప్రస్తావించారు. ఈసీని తప్పుబడుతూ దురుద్దేశాలు ఆపాదిస్తున్నారన్నారు. ఎస్ఈసీ సమావేశానికి ఉద్యోగ సంఘాలు ఎందుకు హాజరు కాలేదని జస్టిస్ కౌల్ ప్రశ్నించారు. సుప్రీం కోర్టులో మధ్యాహ్నం ప్రారంభమైన విచారణ ఇంకా కొనసాగుతోంది. పంచాయతీ ఎన్నికలపై ఏపీ ప్రభుత్వం, ఉద్యోగ సంఘాలు పిటిషన్లు దాఖలు చేశాయి. ఎన్నికలపై హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టులో ప్రభుత్వం సవాల్ చేసింది. సింగిల్ జడ్జి ఉత్తర్వులను కొట్టివేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వ పిటిషన్‌కు ముందే ఎస్ఈసీ కేవియట్ దాఖలు చేసింది. విచారణలో తమ వాదనలు పరిగణనలోకి తీసుకోవాలని కోరింది. అమరావతి: పంచాయతీ ఎన్నికలను ఎస్ఈసీ రీ షెడ్యూల్ చేసింది. రెండో దశ ఎన్నికలను తొలి దశగా మారుస్తూ రీ షెడ్యూల్ ప్రకటించింది. మూడో దశ ఎన్నికలను రెండో విడతగా, నాలుగో దశ ఎన్నికలను మూడో విడతగా ఎస్ఈసీ మార్చు చేసింది. మొదటి దశ ఎన్నికలను నాలుగో విడతగా మార్చింది. ఎన్నికల ఏర్పాట్లు పూర్తికానందున రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది.

ఫిబ్రవరి 9, 13, 17, 21 తేదీల్లో పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. తొలి దశకు ఈ నెల 29 నుంచి, రెండో దశకు ఫిబ్రవరి 2 నుంచి, మూడో దశకు ఫిబ్రవరి 6 నుంచి, నాలుగో దశకు ఫిబ్రవరి 10 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఫిబ్రవరి 9న తొలి విడత, ఫిబ్రవరి 13న రెండో దశ, ఫిబ్రవరి 17న మూడో దశ, ఫిబ్రవరి 21న నాలుగో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు.

ఆడపిల్లల చదువు సమాజానికి వెలుగు : మంత్రి

హైదరాబాద్, జనవరి25: ఆడపిల్లల చదివిస్తే సమాజం వెలుగొందుతుందని, సమాజంలో మార్పు రావాలంటే ఆడపిల్లల విద్య ఆవశ్యకమని రాష్ట్ర గిరిజన, స్త్రీశిశు సంక్షేమశాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. కొవిడ్ సమయంలో వివిధ రంగాల్లో విశేష కృషిచేసిన మహిళలకు 'ఇండియన్ టీన్ స్పిరిట్' పేరుతో అపోలో గ్రూప్ ఆధ్వర్యంలో అవార్డులు అందించారు. బిర్లా సైన్స్ సెంటర్‌లోని భాస్కర ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమా2నికి మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్యఅతిథిగా హాజరై అవార్డులు ప్రదానం చేసి మాట్లాడారు.

బాలిక విద్యకు సీఎం కేసీఆర్ అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. బాలికలకు ప్రత్యేక గురుకులాల ఏర్పాటే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఆడబిడ్డల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నది. కడుపులో ఉన్నప్పటి నుంచి కల్యాణం జరిగే వరకు అన్నిస్థాయిలో అండగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్ తదితర పథకాలతోపాటు షీటీమ్స్ ఏర్పాటు చేసి మహిళల సంక్షేమం, భద్రతకు ఎనలేని ప్రాధాన్యం ఇచ్చామన్నారు. అవార్డులను ప్రదానం చేసిన అపోలో సంస్థ నిర్వాహకులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి అరుణ, షీటీమ్స్ అడిషనల్ డీసీపీ శిరీషా రాఘవేంద్ర, అపోలో సీనియర్ డాక్టర్ ఆశిశ్ చౌహాన్‌తోపాటు పలువురు డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్సీడీసీకి స్థలం కేటాయించాలి

2019లోనే అనుమతించింది

సీఎం కేసీఆర్‌కు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖ

హైదరాబాద్,జనవరి25(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయదలచిన ఎన్సీడీసీకి స్థలం కేటాయించాలి అని లేఖలో విజ్ఞప్తి చేశారు. '2019లోనే ఎన్సీడీసీ అనుమతించింది. నిధులు కూడా విడుదల చేసింది. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు స్థలం కేటాయించలేదు. కేంద్ర ప్రభుత్వ అధికారులు 3 ఎకరాల భూమి కావాలని అడిగి ఏడాదిన్నర అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదు. ఎన్సీడీసీ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసి ఉంటే కరోనాపై పోరాటానికి మరింతగా ఉపయోగపడేది. కేంద్ర మంత్రితో మాట్లాడి ఎన్సీడీసీ హైదరాబాద్‌కు తీసుకుని వచ్చా. మీరు స్థలం కేటాయిస్తే వెంటనే ఎన్సీడీసీ ఏర్పాటుకు బాధ్యత నేను తీసుకుంటా. ఇప్పటికైనా స్థలం గుర్తించి.. కేటాయించి... పనులు ప్రారంభించేలా ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ తీసుకోవాలి' అంటూ లేఖలో కిషన్‌రెడ్డి కోరారు.

అసదుద్దీన్ ఓవైసీపై వారెంట్‌ను రద్దు చేసిన కోర్టు

హైదరాబాద్,జనవరి25(ఆర్ఎన్ఎ): ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీపై నాన్ బెయిలబుల్ వారెంట్ కోర్టు వెనక్కి తీసుకుంది. మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీపై జరిగిన దాడి కేసులో అసదుద్దీన్ విచారణకు హాజరు కాకపోవడంతో ప్రత్యేక న్యాయస్థానం జనవరి 18న నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 25కు వాయిదా వేసింది.

అయితే జనవరి 22న కోర్టుకు హాజరైన అసదుద్దీన్ తాను కోర్టు విచారణకు హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే నేడు ఆయన కోర్టుకు హాజరయ్యారు. తనపై జారీ అయిన నాన్ బెయిలబుల్ వారెంట్ ఉపసంహరించాలని కోర్టు అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో ఆయనపై జారీ అయిన నాన్‌బెయిలబుల్ వారెంట్‌ను కోర్టు రద్దు చేసింది. ఇక, 2016 జీహెచ్ఎంసీ ఎన్నికల సమయంలో షబ్బీర్ అలీ ప్రయాణిస్తున్న కారును కొందరు వ్యక్తులు అడ్డుకున్నారు. అనంతరం ఆయనపై దాడికి దిగారు. ఈ ఘటనకు సంబంధించి మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ ఘటనకు సంబంధించి అసదుద్దీన్‌ను ప్రధాన నిందితుడిగా పేర్కొన్నారు.

ఈ మేరకు ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ప్రత్యక్ష సాక్ష్యులు, వీడియోలు ఉన్నట్టు పోలీసులు చార్జిషీట్‌లో పేర్కొన్నారు. మరోవైపు షబ్బీర్ అలీపై దాడిలో తన పాత్ర లేదని అసుదుద్దీన్ గతంలోనే తెలిపారు. తాను దాడి చేసే వారిని అడ్డుకున్నానని చెప్పారు. ఇక, ఈ కేసులో అసదుద్దీన్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన తరపు న్యాయవాది పేర్కొన్నారు. ఈ మేరకు న్యాయస్థానంలో డిశ్చార్జ్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే మీర్‌చౌక్ పోలీసులు కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. షబ్బీర్ అలీపై దాడిలో అసదుద్దీన్ పాత్ర ఉందని కోర్టులో వాదనలు వినిపించారు. దీంతో అసదుద్దీన్ విచారణకు హాజరుకావాలని న్యాయస్థానం ఆదేశించింది. అయితే అసదుద్దీన్ పలుమార్లు కోర్టుకు గైర్హాజర్ కావడంతో ఈ నెల 18న న్యాయస్థానం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది.

చరిత్రలో నేటినిజం





జనవరి 26 ప్రఖ్యాత టీవీ. సినిమా నటి శ్రీమతి వందనాపాఠక్ పుట్టినరోజు.

-రాధశ్రీ
సెల్: 9494481210



నేటినిజం
మంగళవారం 26-1-2021

అపహాస్యం అవుతున్న ప్రజాస్వామ్యం

ఎన్నికలు అపహాస్యం అవుతున్నాయి. డబ్బులతో ఓట్లను కొనుగోలు చేయడం అన్నది చిటికెలో పని అన్న చందంగా మారింది. గ్రామ పంచాయితీ మొదలు అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల విన్యాసం చూస్తుంటే ప్రజాప్రతినిధులు ఎన్నికలను పక్కా వ్యాపారంగా మార్చారు. డబ్బులు పెట్టి ఓట్లు కొనుగోలు చేసి, ప్రజలపై సవారీ చేసేలా తయారవుతున్నారు. గెలుపు లక్ష్యంగా విచ్చలవిడిగా డబ్బు,మద్యం ఖర్చు పెడుతున్న తీరు మన ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేదిగా తయారయ్యింది. దీనిపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టాలి. ధనప్రవాహాన్ని అడ్డుకునే ప్రయత్నాలు చేయాలి. పక్కాగా ఎన్నికలు జరిగేలా చూడాలి. ఏటా ఓటరు దినోత్సవం జరుపుకోవడం...ఓటరు నమోదు చేపట్టడం ఓ ప్రహసనంగా మారింది. అలాగే దేశంలో ప్రజాస్వామ్యం అని గొప్పలు చెప్పుకుంటూ గణతంత్రాలు జరుపుకుంటున్న వేళ మనలను మనం ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రజలు కూడా డబ్బులు తీసుకుని ఓట్లు వేసినంత కాలం పాలకులకు లొంగి ఉండాల్సిందే అన్న నిజాన్ని గుర్తించాలి. వారు వచ్చింది మొదలు తమ స్వలాభం కోసం తప్ప ప్రజల కోసం పనిచేయరు. రాజ్యంగాన్ని సిద్ధం చేసుకుని అమలు చేసుకుంటున్న వేళ ధనరాజకీయాలు ఎంతవరకు సమంజసమో అన్నది పాలకులుగా రాజకీయ పార్టీల నేతలు మననం చేసుకోవాలి. అందరికీ సమన్యాయం అందుతుందా అన్నది చూడాలి. రాజకీయ దృక్కోణంలో కాకుండా అభివృద్ధి కోణంలో పాలన చేయాల్సిన విషయాన్ని పాలకులు వంటబట్టించు కోవాల్సి ఉంది. ఐదేళ్లు అధికారంలోకి రాగానే మరో ఐదేళ్ల గద్దెపై ఉండడ మెలా అన్న ఆలోచన చేయడం వల్లనే భారత్ 70 ఏళ్ల తరవాత కూడా ఇంకా దారిద్ర్యం, నిరక్షరాస్యత, వసతుల కొరత, ఆహారధాన్యాల కొరతతో అలమటిస్తోంది. ఇదంతా పాలకుల దృష్టి లోపంగా చూడాలి. ఈ 70 ఏళ్ల వైఫల్యాలపై పాలకులు ఆత్మపరిశీలన చేసుకునే సమయమిదే. రాజకీయాలను పక్కన పెట్టి సానుకూలంగా ఆలోచన చేసి ముందుకు సాగాల్సిన సమయమిది. గతంలో ఎన్నడూలేని విధంగా ఇటీవలి కాలంలో ధన ప్రవాహం విచ్చలవిడిగా కొనసాగుతోంది.

ఓటుకు రూ.వెయ్యినుంచి రూ.5వేల వరకు చెల్లించడం చూస్తుంటే ఈ డబ్బులు ఎక్కడి నుంచి తెస్తున్నారు..ఎలా రాబడతార్న ఆలోచన ప్రజలు చేయాలి. మున్సిపల్ ఎన్నికలే తీసుకుంటే ఒక్కో వార్డులో అభ్యర్థి కనీసం రూ.10నుంచి రూ.25లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు. వార్డుల్లో రూ.50లక్షల వరకు ఖర్చు చేసినట్లు వింటున్నాం. ఒక్కో మునిసిపాలిటీ పరిధిలో అభ్యర్థులు రూ.30కోట్లకుపైగా ఖర్చు చేశారని అంచనా. ఇంతగా డబ్బులు ఎక్కడివి..ఎందుకు ఖర్చు చేస్తున్నారు...గెలిచాక ఏం చేస్తారన్న దానికి సమాధానం లేదు. బహిరంగంగా డబ్బులు పంచుతున్నా అధికారులు, పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. విపక్ష పార్టీల అభ్యర్థులపై నిర్బంధం పెంచడం.. రెబల్స్ అభ్యర్థులను కట్టడి చేయడం వంటివి చేస్తూ అధికారం దక్కించుకోవడం కోసం నానాగడ్డీ కరుస్తున్నారు. గణతంత్ర దినోత్సవం జరుపు కోబోతున్న తరుణంలో మనం మన ఎన్నికల విధానాన్ని సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. రాజకీయాల్లో ధనప్రభావం ఉన్నంత కాలం ప్రజలకు మేలు జరుగదు. రాజకీయ పార్టీలకు అధికారమే తప్ప ప్రజలు,ప్రజా సేవ అభివృద్ధి కనబడడం లేదు. ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గవర్నర్ వ్యవస్థ ఇలా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం బదులు నానాటికి దిగజారుస్తున్నాయి. ప్రజల డబ్బు నీళ్లప్రాయంగా ఖర్చవుతోంది. రాజకీయాల్లో ఎదుటి పక్షాలను ఢీకొట్టేందుకు తమ తెలివిని ఉపయోగిస్తున్న పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో శ్రద్ధ చూపడం లేదు. ఈ దశలో ఇలాంటి ప్రజాస్వామ్యం కొనసాగితే మరో 70 ఏళ్లయినా మన భారత్ రాత మారదు.

రాజకీయ సంస్కరణలు రావాలి. పాలకుల తీరులో మార్పు రావాలి. ప్రజాధనం వృధా ఖర్చులకు కళ్లెం

పడాలి. అప్పుడే ప్రజలకు స్వాతంత్ర్య ఫలం దక్కుతుంది. అప్పుడే భారత్ ఉజ్వలంగా వెలుగుతుంది. నిజానికి దేశంలో నల్లధనం, అవినీతి పోవాలంటే రాజకీయ పార్టీల నుంచే ప్రక్షాళన మొదలవ్వాలి. నల్లధనం రూపంలో రాజకీయ పార్టీలు విరాళాలు తీసుకుని ఓటర్లను కొనుగోలు చేయడానికి వాడుతున్నాయి.

ఎన్నికలు అయ్యాక తగిన మెజారిటీ సమకూరని సందర్భాలలో ఎమ్మెల్యేలు లేదా ఎంపీల బేరసారాల కోసం ఈ నల్లధనాన్నే వాడుతున్నారు. వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలలో అత్యధిక భాగం నల్ల డబ్బు రూపంలోనే ఉంటోంది. ఈ పరిస్థితిని నివారించకుండా ఎన్ని సంస్కరణలు చేసినా ఫలితం ఉండదు. ప్రజలకు అందని నగదు రాజకీయ పార్టీలకు మాత్రం లభిస్తోంది. ఎన్నికల్లో ఆయా పార్టీలు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న వైనం చూస్తున్నాం. ఇకపోతే 71ఏళ్లుగా గణతంత్రం సరిగా అమలు కావడం లేదు. ప్రజలు సంపూర్ణత సాధించేలా పథకాలు అమలు కావడం లేదు. నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతోంది. ఆరోగ్యం అందని ద్రాక్షగా మారింది. విద్య విలాసవస్తువుగా మారింది. ఇలాంటి అసమనాతలను రూపుమాపేందుకు పాలకులు చిత్తశుద్ధితో కృషి చేయాలి. ఆనాటి పాలకుల దూరదృష్టి లోపం కారణంగా మనకు వారసత్వంగా వచ్చిన సకల అవలక్షణాలు ప్రజలను ఇంకా దరిద్రంలోనే ముంచెత్తుతున్న వేళ పాలకులు గతాన్ని నెమరే సుకుని ముందుకు సాగాల్సిన వేళ ఇది.దేశంలో ఇప్పటికీ సరైన ప్రాజరోగ్య వ్యవస్థ లేదు. వ్యవసాయ రంగం కుంగి కృషించిపోతోంది. రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఆహార ధాన్యాలకు మద్దతు ధరలు అందడం లేదు. విద్య మిధ్యగా మారింది. ఉద్యోగాల కల్పన అంతంత మాత్రంగానే ఉంది. ఈ అసమానతల తొలగింపునకు రాజకీయ సంకల్పం బలంగా ఉండాలి. అలాంటి నాయకులు రావాలి. అలాంటి వారితోనే ఈ దేశం బాగుపడుతుంది తప్ప అప్పటి వరకు గణతంత్రాలు ఎన్నయినా మార్పు రాదు. ధనరాజకీయాలను మార్చాల్సిన అవసరం ఉంది. రాజకీయాల్లో నిజాయితీపరులు రావాలి. దేశమంటే అంకితభావం ఉన్న వారి చేతుల్లో పాలన ఉండాలి. అప్పుడే మనం మారుతాం. డబ్బుతో ఓట్లు కొనుగోలు చేసే సంస్కృతికి చరమగీతం పాడకపోతే పెనుముప్పు రాగలదని ప్రజలు కూడా గుర్తించాలి.

సీడ్‌హబ్‌గా రూపుదిద్దుకుంటున్న తెలంగాణ

నిజామాబాద్,జనవరి25(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్రాన్ని సీడ్‌హబ్‌గా కేసీఆర్ తయారుచేసేందుకు ప్రభుత్వం అన్ని ప్రణాళికలు రూపొందించిందని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. రైతులకు, ప్రజలకు అవసరాలకు అనుగుణంగా పంటలు పండించేందుకు రైతాంగాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. రైతాంగం పంటల కోసం ప్రభుత్వం పెట్టుబడి రూపంలో ప్రతి ఎకరాకు రెండు పంటలకు పది వేలు అందిస్తున్నారని అన్నారు. రైతులు పండించిన పంట దళారుల చేతుల్లో మోసపోకుండా రైతుల సమన్వయ సమితులచే కొనుగోలు చేయించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలకు, నాయకులకు ఉందన్నారు. పార్టీలో చేరుతున్న కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రైతుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. 24 గంటల విద్యుత్, రైతు సంబంధ సమస్యలతో పాటు ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తుండడంతో పైరవీలకు తావులేకుండా పోయిందని పేర్కొన్నారు. దీనికి తోడు జిల్లాల విభజన జరిగి పరిపాలన ప్రజలకు మరింత చేరువ కావడంతో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారమవుతున్నాయన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన సమస్యలతోపాటు విభజన సమస్యల పరిష్కారంకోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు.

స్వచ్ఛ తెలంగాణకు సహకరించాలి

ఖమ్మం,జనవరి25(ఆర్ఎన్ఎ): ప్రభుత్వం స్వచ్ఛ తెలంగాణ పేరుతో పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నది. అందులో భాగంగానే ఇంటింట మరుగుదొడ్డి తప్పని సరి అవసరమని భావించిన ప్రభుత్వం ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకునేందుకు చేయూతనందించింది. మరుగుదొడ్డు లేకపోతే బహిరంగ మలవిసర్జన ద్వారా ఎలాంటి నష్టాలు జరుగుతాయో ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మాణం చేయకపోవడంతో అంటువ్యాధులు తప్పవని ప్రచారం చేపట్టారు. దీంతో ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మాణం చేయాలనే పట్టుదలతో చేపట్టిన మహాయజ్ఞం పూర్తయ్యిందని, అతి త్వరలోనే ఖమ్మం జిల్లాను ఓడీఎఫ్ జిల్లాగా ప్రకటిస్తామని జడ్పీ సీఈఓ తెలిపారు. పరిశుభ్రత ఉండాలంటే ప్రతిఒక్కరు మరుగుదొడ్డి నిర్మాణం చేసుకోవాలన్నారు. ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి, పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత అని సూచించారు. రోగాలువస్తే వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్న మనం, ఆ రోగం రాకుండా చూసుకునే చర్యలు తీసుకోవడంలో అజాగ్రత్త వహిస్తున్నామన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే, గ్రామంలో డ్రైనేజీ, మురుగు కాలువలు శుభ్రంగా ఉంచుకుంటే, ప్రతి ఇంటా మరుగుదొడ్డి, ఇంకుడు గుంతలుంటే ఊరంతా పరిశుభ్రంగా ఉంటుందన్నారు.

దళారుల ప్రమేయం లేకుండా కంది కొనుగోళ్లు

అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణ

ఆదిలాబాద్,జనవరి25(ఆర్ఎన్ఎ): ఏడాది కంది కొనుగోళ్ల విషయంలో అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. అంచనా వేసిన అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశారు. రైతులు నష్టపోకుండా వ్యవసాయ మార్కెట్‌యార్డుల్లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. మార్క్‌ఫెడ్ అధికారులు జిల్లా కేంద్రంతో పాటు జైనథ్, ఇచ్చోడ, బోథ్, ఇంద్రవెల్లి, బేల మార్కెట్‌యార్డుల్లో కంది పంటను కొనుగోలు చేయనున్నారు. జిల్లాలో ఇప్పటికే ఆదిలాబాద్, జైనథ్‌లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కాగా మిగితా చోట్ల గురువారం కొనుగోళ్లను ప్రారంభించారు. దీంతో రైతులకు తమ పంటలను దళారులు, వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోకుండా మార్క్‌ఫెడ్ కేంద్రాల ద్వారాలకు పంటను విక్రయించుకుని కనీస మద్దతు ధర పొందుతున్నారు. మార్క్‌ఫెడ్ అధికారులు మార్కెట్‌యార్డుల్లో కొనుగోళ్లను పరిశీలిస్తున్నారు. దళారులు మార్కెట్ రాకుండా సిబ్బందిని నియమించారు. రైతుల మాత్రమే తీసుకువచ్చిన పంటను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు.జిల్లా వ్యాప్తంగా కంది పంట దిగుబడులు ప్రారంభం కాగా పంట కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలో ని ప్రభుత్వ

రంగ సంస్థ మార్క్‌ఫెడ్ ద్వారా ఆరు మార్కెట్‌యార్డుల్లో పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.సాధారణంగా పంట దిగుబడులు ఎక్కువగా ఉన్నప్పుడు రైతులకు దళారులు బెడద ఎక్కువగా ఉంటుంది. పంట నాణ్యత, తేమ పేరిట తూకంలో కోతలు విధిస్తారు. జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలకు పంటను అమ్మకానికి తీసుకువచ్చిన తిరిగి తీసుకుపోలేక వ్యాపారులు నిర్ణయించిన ధరకు అమ్ముకోవాల్సి వచ్చేది. ఇలా జిల్లాలో పత్తి, సోయాబీన్, కంది పంటలు విక్రయాల్లో రైతులు నష్టపోతుంటారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో జిల్లా వ్యాప్తంగా దళారుల దందాకు బ్రేక్ పడింది.ఈ సీజన్‌లో వర్షాలపై ఆధారపడి పత్తి, సోయాబీన్, కంది పంటలను రైతులు పండించారు. రైతులు కష్టపడి సాగుచేస్తున్న పంటలు దళారుల పాలు కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. జిల్లా వ్యాప్తంగా వివిధ పంటల దిగుబడులు రైతులు నష్టపోకుండా అధికారులు ముందస్తు ప్రణాళికలు తయారు చేస్తున్నారు.

నల్లగొండలో ఇద్దరు వ్యక్తుల దారుణ హత్య

నల్లగొండ,జనవరి25(ఆర్ఎన్ఎ): పట్టణంలో ఇద్దరు వ్యక్తుల హత్యలు కలకలం రేపాయి. రాంనగర్‌లోని ఎంఏ బేగ్ ఫంక్షన్ హాల్ వద్ద ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు హత్యకు గురయ్యారు. దుండగులు వారిని బండరాళ్లతో కొట్టి చంపారని పోలీసులు తెలిపారు. ఘటనా స్థలంలో లభించిన మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతులు బీహార్‌కు చెందినవారిగా అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై నల్లగొండ టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

ముంబై ఆజాద్ మైదానం చేరుకున్న రైతులు

-గవర్నర్‌కు వినతి పత్రం ఇవ్వడానికి భారీగా రాక

ముంబై,జనవరి25(ఆర్ఎన్ఎ): నూతన సాగు చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న రైతులకు మద్దతుగా ముంబైలోని ఆజాద్ మైదానంలో నిర్వహిస్తున్న సభకు కర్షకులు భారీగా తరలివచ్చారు. మహారాష్ట్రలోని 21 జిల్లాల నుంచి దాదాపు 10 వేల మంది రైతులు ఇప్పటికే ఆజాద్ మైదానానికి చేరుకున్నారు. ఈ రోజు ర్యాలీగా తరలివెళ్లి మహారాష్ట్ర గవర్నర్‌కు వినతిపత్రం ఇస్తామని రైతు సంఘం నేతలు తెలిపారు. కుటుంబ సమేతంగా ముంబైకి తరలివచ్చామని.. వ్యవసాయం లేకపోతే తామంతా రోడ్డుపై పడాల్సి వస్తుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. నేడు నిర్వహించే సభలో ఎన్సీపీ అధినేత శరద్ పవార్ సహా.. మహారాష్ట్ర అధికార కూటమి మహా వికాస్ అఘాడీకి చెందిన ప్రముఖ నేతలు పాల్గొననున్నారు.

దేశీయ ఉత్పత్తులను ప్రోత్సాహించాలి

మేకిన్ ఇండియాకు మరింత పదును పెట్టాలి
స్థానిక వ్యాపారుల వెన్నుతట్టాలి

న్యూఢిల్లీ,జనవరి25(ఆర్ఎన్ఎ): నేలవిడిచి సాము చేసే విధంగా దేశీయంగా ఉత్పత్తులపై దృష్టి పెట్టి స్వయం సమృద్ధి సాధించకుండా విదేశీ పెట్టుబడులకు వెంపర్లాడుతున్న విధానం పోవాలి. దేశీయంగా ఉన్న సాంకేతికతను ఉపయోగించుకుని యువతను స్వయం సమృద్ధికి సన్నద్ధం చేయాలి. వ్యవసాయం, అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తే ఈ దేశం ఇతర దేశాలకు ఆహారధాన్యాలను ఎగుమతి చేయగలదు. సింగపూర్, మలేషియా తదితర చిన్నదేశాలను ఆదర్శగా తీసుకుని ఆయా రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించే ప్రణాళికలతో సాగాల్సిన అవసరాన్ని ఈ గణతంత్రం రోజు ప్రతిన తీసుకోవాలి. మేకిన్ ఇండియాను బలంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లి అందుకు అనుగుణంగా కార్యాచరణ చేయాలి. కరోనా కష్టాలను మననం చేసుకుని స్వయం ఉపాధి పెంచగలిగితే అంతకు మించిన ఆనందం ఉండదు. యువతకు ఉపాధి కల్పించే రాంగాలకు ఇతోధికంగా అంటే..వడ్డీ రహిత రుణాలు ఇవ్వగలగాలి. జెండా ఎగుర వేయడమే గాకుండా ప్రజల కోసం పరితపించేలా పాలన సాగిస్తామని ప్రతిన చేయాల్సిన సమయమిది. ఇంతకాలం ఎక్కడ లోపం ఉందో గుర్తించి అవలోకనం చేసుకోవాలి. ఆత్మపరిశీలన చేసుకోవాలి. విద్యావైద్య రంగం ఎందుకు వెనకబడి ఉందో తెలుసుకోవాలి. ఆహారధన్యాలను ఇంకా ఎందుకు దిగుమతి చేసుకుంటున్నామో ఆలోచన చేయాలి. అన్నిరంగాల్లో మనం ముందంజ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. మనం చేపట్టిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడం లేదన్న విషయాన్ని గుర్తించడం లేదు. జిఎస్టీని సమర్థించిన ఆయా రాష్ట్రాల సిఎంలే ఇప్పుడు దాని బారినుంచి రక్షించాలని కోరుకుంటున్నారు. వివిధ రంగాలపై అదిచూపిస్తున్న చెడు ప్రభావాన్ని విశ్లేషించు కోవాల్సిన కేంద్రం ప్రభుత్వం మొదిగా వ్యవహరిస్తోందే తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. బ్యాంకుల్లో దాచుకున్న డబ్బును సొంత అవసరాలకు తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడటాన్ని గ్రామాల్లో ఇప్పటికీ చూస్తున్నాం. ఆహారధాన్యాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులను పాలకుల విసలాలకు ఖర్చు చేసుకుంటున్నారు. ఎన్నికలలో డబ్బు అవనరం లేకుండా సంస్కరణలు తీసుకురాకుండా ఎన్ని చర్యలు తీసుకున్నా లాభం లేదు. రాజకీయ పార్టీల ప్రధాన లక్ష్యం అధికారమే కనుక, ఆ అధికారం కోసం ఎంతకైనా తెగబడతాయని ఈ 70 ఏళ్లలో నిరూపితం అయ్యింది. ఆ క్రమంలోనే ఖర్చు వందలు, వేల కోట్ల రూపాయలకు చేరిపోయింది.

ఇకపై 24 గంటలు తాగునీరు : మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట, జనవరి25 : పట్టణ ప్రజలకు 24 గంటలు తాగునీరు అందించే రోజులు ఎంతో దూరం లేవని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి వెల్లడించారు. రూ.17.58 కోట్ల అంచనా వ్యయంతో సూర్యాపేట పుల్లారెడ్డి చెరువు మీద నిర్మించ తలపెట్టిన మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు వెనుక అన్నది గమనిస్తే 2014 తరువాత పట్టణంలో వచ్చిన మార్పు అనేది ప్రతి ఒక్కరికీ బోధపడుతుందన్నారు.

మురికి నీటి నుంచి విముక్తి పొంది స్వచ్ఛమైన తాగునీరు సరఫరాతో అభివృద్ధి కనిపిస్తుందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఏర్పడ్డ టీఆర్ఎస్ ప్రభుత్వంలో కలసికట్టుగా అభివృద్ధిని సాధిచుకున్నామని ఆయన తెలిపారు. మునుముందు కూడా ఇదే తరహాలో కలసికట్టుగా ముందుకు సాగితే మరింత అభివృద్ధి సాధించుకోవచ్చని ఆయన చెప్పారు. పట్టణంలో రోడ్ల నిర్మాణాలు మరింత వేగవంతం చేస్తామన్నారు.

సూర్యాపేట అంటేనే బొడ్డురాయి బజార్ చుట్టుపక్కల ప్రాంతాలని, ఆ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి మార్పుకు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అటువంటి అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణాలతో ప్రజలలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పుతున్నారని ఆయన తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనలో ముందున్నామని యావత్ రాష్ట్రం సూర్యాపేట వైపు చూసేలా అభివృద్ధి జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

ఇప్పటికే స్వచ్ఛ సూర్యాపేటగా పేరొందిన సూర్యాపేట లో మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని ఆయన కోరారు. పేద ప్రజల ప్రేమ వెలకట్టలేనిదని అటువంటి ప్రజలు ఉన్న చోట మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

రెండేళ్ల తర్వాత నెరవేరనున్న కల

అగ్రవర్ణ పేదలకు దక్కనున్న ఊరట

హైదరాబాద్,జనవరి25(ఆర్ఎన్ఎ): అగ్రవర్ణ పేదలు ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న రిజర్వేషన్ల కల ఎట్టకేలకు నెరవేరబోతోంది. రెండేళ్ల కిందటే దేశవ్యాప్తంగా ఈ 10 శాతం రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయి. దేశంలోని అగ్రవర్ణ పేదలకు విద్య, ఉద్యోగాల్లో 10? రిజర్వేషన్లను కల్పించాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని సవరించి దీన్ని అమల్లోకి తెచ్చింది. దీన్ని అమలు చేయాలో వద్దో రాష్ట్రాలే నిర్ణయం తీసుకోవాలని సూచించింది. దాంతో బీజేపీ పాలిత రాష్ట్రాలు అమల్లోకి వచ్చినా, తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు అమల్లోకి రాలేదు. రెండేళ్ల తర్వాత తాజాగా రిజర్వేషన్లను అమలు చేస్తామంటూ సీఎం కేసీఆర్ ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని అగ్రవర్ణాల జనాభా 18 శాతానికంటే ఎక్కువ ఉందని ఆయా సంఘాల నేతలు వివరిస్తున్నారు. వీరిలో 90 శాతం రిజర్వేషన్లకు అర్హులు ఉంటారని విశ్లేషిస్తున్నారు.

ఇదిలావుంటే ప్రకటనతో పాటు రిజర్వేషన్ల అమలు తీరుపై ప్రభుత్వం మరింత స్పష్టతనివ్వాల్సి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం బడుగు బలహీన వర్గాలకు రాష్ట్రంలో 50 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. ఎస్సీలకు 15, ఎస్టీలకు 6, బీసీలకు 29.. మొత్తం 50 శాతం రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. టీఎ?సపీఎస్సీ చేపట్టే వివిధ రకాల ఉద్యోగ ఖాళీల భర్తీలో ఈ 50 శాతం రిజర్వేషన్లను పాటిస్తోంది. ఇంజనీరింగ్, వైద్య, ఇతర విద్యా సంబంధిత సీట్ల భర్తీలోనూ ఇదే పద్ధతి అనుసరిస్తున్నారు.

ఈడబ్ల్యూఎస్ కోసం విద్యా కోర్సుల్లో 10 శాతం సీట్లను పెంచాల్సిందే. అంటే 110 సీట్లలో 50 ఎస్సీ, ఎస్టీ, బీసీలతో మిగతా 50 సీట్లను ఓపెన్ కాంపిటీషన్‌తో, 10 సీట్లను ఈడబ్ల్యూఎ?సతో భర్తీ చేస్తారు. సెంట్రల్ పూల్ సీట్లను కేంద్రం ఇలాగే భర్తీ చేస్తోంది. దేశంలోని పలు రాష్ట్రాలు ఇలా 10 శాతం సీట్లను వివిధ కోర్సుల్లో పెంచి ఈడబ్ల్యూఎస్‌కు వర్తింపజేశాయని నిపుణులు చెబుతున్నారు. నీట్, జేఈఈ, గేట్, సివిల్స్‌లో కూడా 10 శాతం అదనపు సీట్లను పెంచి అమలు చేశారని తెలిపారు. గుజరాత్‌లోనైతే ఈడబ్ల్యూఎస్‌కు 10 శాతం రిజర్వేషన్లతో పాటు ఐదేళ్ల వయసు మినహాయింపును కూడా

వర్తింపజేస్తున్నారన్నారు. ఉద్యోగ నియామకాల్లో 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేయాలంటే ఓపెన్ కాంపిటీషన్ శాతాన్ని తగ్గించక తప్పదు. టీఎస్‌పీఎస్సీ, ఇతర సంస్థలు పోస్టుల భర్తీలో 50 శాతం పోస్టులను ఓపెన్ కాంపిటీషన్ కింద పెడుతున్నాయి. ఈడబ్ల్యూఎస్‌కు 10 శాతం రిజర్వేషన్లను వర్తింపజేస్తే ఓపెన్ కాంపిటీషన్ 40శాతానికి తగ్గుతుంది. అప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీలతోపాటు ఈడబ్ల్యూఎస్, ఇతర అగ్రవర్ణాల వారందరూ జనరల్ కేటగిరీ కింద ఉండే 40 శాతం సీట్లకు పోటీ పడతారు. ఈడబ్ల్యూఎస్‌కు 10 శాతం రిజర్వేషన్ల అమలుపై ప్రభుత్వం ఓ కమిటీని వేసే అవకాశముందని సమాచారం. ఈ కమిటీ ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం చేసి నివేదిక ఇస్తుందని, అనంతరం ప్రభుత్వం మార్గదర్శక ఉత్తర్వులను జారీ చేస్తుందని తెలిసింది. ప్రస్తుతం రాష్ట్రంలో అగ్రవర్ణాల కింద బ్రాహ్మణ, వైశ్య, రెడ్డి, వెలమ, కమ్మ తదితర సామాజిక వర్గాలున్నాయి. వీరికి జనాభా దామాషాలో 10 శాతంఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేయవచ్చని ఓ నేత అభిప్రాయపడ్డారు. అయితే ప్రభుత్వం అంత లోతుపాతుల్లోకి వెళ్లకపోవచ్చని, కేంద్ర సవరణ ప్రకారం సీట్లను పెంచి అగ్రవర్ణాలకు వర్తింపజేస్తుందని ఓ అధికారి చెప్పారు. అయితే రాష్ట్రంలో బీసీలకు 29 శాతం రిజర్వేషన్లే అమలవుతున్నాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య చెప్పారు. జనాభాకనుగుణంగా వీటిని 52 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకూ అలాగే పెంచాలన్నారు. మొత్తంగా రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల్లో జన్మించి పేదరికంలో మగ్గుతున్నవారికి ఇకపై 10 శాతం రిజర్వేషన్లు అమలు కానున్నాయి. విద్య, ఉద్యోగావకాశాల్లో రిజర్వేషన్ ఫలాలు అందనున్నాయి. కేంద్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రాష్ట్రంలోనూ అమలు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించాక ఆయా వర్గాల్లో ఆనందం వ్యక్తం అవుతోంది.

కృష్ణానీటితో చెరువులకు పుష్టి: ఎమ్మెల్యే చిట్టెం

మహబూబ్‌నగర్,జనవరి25(ఆర్ఎన్ఎ): కృష్ణానది నీటితో చెరువులను నింపి చెరువు ఆయకట్టుకు పూర్తి స్థాయిలో నీరు అందించడమే టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి అన్నారు.మక్తల్ పెద్ద చెరువు ఆయకట్టు కింద సాగు చేసిన వరి పంట చేతికి వచ్చేంత వరకు నీరు అందిస్తామని అన్నారు. బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువ నుంచి మోటర్ల ద్వారా చెరువులోకి నీటి విడుదలను ఎమ్మెల్యే చిట్టెం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రిజర్వాయర్‌కు నీటి విడుదల సమయంలో మక్తల్ చెరువుకు ప్రధాన కాలువ నుంచి న

వచ్చే దీపావళి నాటికి దుబాయ్ దేవాలయం పూర్తి

దుబాయి,జనవరి25(ఆర్ఎన్ఎ): యూఏఈలో కొత్తగా నిర్మిస్తున్న హిందూ దేవాలయం వచ్చే ఏడాది అక్టోబర్‌కు పూర్తి కానుందని దేవాలయ ట్రస్టీ రాజు శ్రాఫ్ వెల్లడించారు. 2022 దీపావళికి దేవాలయాన్ని ప్రారంభించాలని అనుకుంటున్నట్టు ఆయన తెలిపారు. దేవాలయ నిర్మాణం శరవేగంగా జరుగుతోందని, ఇప్పటికే బేస్‌మెంట్ పూర్తయినట్టు పేర్కొన్నారు. ఈ దేవాలయానికి గతేడాది ఫిబ్రవరిలో శంకుస్థాపన జరిగింది. బర్ దుబాయిలో ఉన్న సింధి గురు దర్బార్ దేవాలయానికి పొడిగింపుగా ప్రస్తుత దేవాలయ నిర్మాణం జరుగుతోంది. దుబాయిలో ఉన్న పురాతన దేవాలయాల్లో సింధి గురు దర్బార్ దేవాలయం ఒకటి. 1950లలో ఈ దేవాలయం ప్రారంభమైంది. కొత్తగా నిర్మించబోయే దేవాలయం అరేబియన్ లుక్‌లో కనిపించనున్నట్టు ట్రస్ట్ సభ్యులు చెబుతున్నారు.

కేరళలో కరోనా కేసులు ఎక్కువే

అయినా మరణాల రేటు అత్యల్పం

తిరువనంతపురం,జనవరి25(ఆర్ఎన్ఎ): దేశంలోనే కేరళ రాష్ట్రంలో అత్యధికంగా కరోనా కేసులు నమోదు అవుతున్నాయి. కరోనా కేసుల నమోదు జాతీయ సగటు 1.9 శాతం కాగా, కేరళలో కరోనా వేగంగా సంక్రమిస్తూ 12.48 శాతానికి పెరిగింది. కేరళలో కరోనా కేసుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో రోజువారీ కరోనా పరీక్షలను లక్షకు పెంచాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) సిఫారసు చేసింది. అయితే కేరళ రాష్ట్రంలో రోజువారీగా 40వేల నుంచి 60 వేలమందికి కరోనా పరీక్షలు చేస్తున్నామని ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యుడు డాక్టర్ సుల్ఫీ నుహా చెప్పారు.కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య ఎక్కువగానే ఉందని కేరళ సర్కారు అంగీకరించింది. అయితే కేరళలో 15 శాతం వెంటిలేటర్లు, 49 శాతం ఇంటెన్సివ్ కేర్ యూనిట్లలో మాత్రమే రోగులున్నారని రాష్ట్ర ప్రభుత్వం చెబుతోంది. తాము కరోనా టెస్టు పాజిటివ్ రేటు కంటే ఆసుపత్రుల్లో కరోనా రోగుల అడ్మిషన్ రేటు, ఐసీయూ అడ్మిషన్, వెంటిలేటర్ ఆక్యుపెన్సీలను పరిశీలిస్తామని కొవిడ్ కోర్ కమిటీ సభ్యుడు డాక్టర్ మొహమ్మద్ అషీల్ చెప్పారు. అయితే కరోనా రోగుల మరణాల శాతం అత్యల్పంగానే ఉందని కేరళ సర్కారు చెబుతోంది. కేరళ రాష్ట్రంలో ఆదివారం 6,036 కరోనా కేసులు వెలుగుచూశాయని ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి కేకే శైలజ చెప్పారు.

మహిళలకు భద్రత కల్పించాల్సిన భాధ్యత ప్రతిపౌరుణిపై ఉంది

స్త్రీలేకుండా మనం భూమ్మీదికి రాలేదనే విషయాన్ని గుర్తించాలి

ప్రతి మహిళను కుటుంబసభ్యురాలితో సమానంగా చూడాలి

పోకిరీలకు కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్

-కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి

కరీంనగర్. జనవరి 25 (నేటినిజం ప్రతినిధి):ఒంటరిగా ఉన్న, ఇతర రకాల వేధింపులకు లోనయ్యే మహిళలు, విద్యార్థినులకు భద్రతకల్పించాల్సిన భాధ్యత సమాజంలోని ప్రతిపౌరుణిపై ఉందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. మహిళలేనిదే మనం ఈభూమిపైకి రాలేదనే విషయాన్ని గుర్తించి ప్రతి స్త్రీకి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యతను గుర్తించాలని చెప్పారు.

గత సెప్టెంబర్ నుండి షీబృందాలకు పట్టుపడిన 52మంది పోకిరీలకు వారి కుటుంబసభ్యుల సమక్షంలో సోమవారం నాడు పోలీస్ కమిషనర్ కమలాసన్‌రెడ్డి కమిషనరేట్ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి మహిళను మనకుటుంబంలోని సభ్యురాలివలె చూడాలని, వివిధ రకాల వేధింపులకు గురిచేస్తే కేసుల తీవ్రతను బట్టి చట్టపరంగా కఠినకేసులను నమోదుచేస్తామని హెచ్చరించారు. పట్టుబడుతున్న వారిలో ఎక్కువమంది విద్యార్థులు, ప్రైవేటు ఉద్యోగులు ఉంటున్నారని, వారిపై కేసులునమోదైతే వారికి పాస్‌పోర్ట్, ఎలాంటి ఉన్నతచదవులు, ఉపాధి,ఉద్యోగ అవకాశాలు రాకుండా ఈ కేసులు అడ్డుపడుతాయనే విషయాన్ని గుర్తించాలని చెప్పారు. పోకిరీలు సత్రవర్తనతో మెదులుతూ జీవితాలను సరిదిద్దుకోవాలని,చేతులారా ఉజ్వలభవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని తెలిపారు. పట్టుబడిన పోకిరీలలో అవివాహితుల తరపున వారి తల్లిదండ్రులు, భర్తల తరపున వారి భార్యలను పిలిచి ఈ కౌన్సిలింగ్‌ను నిర్వహించారు. భవిష్యత్‌లో తాము ఎలాంటి పోకిరీ చేష్టలకు పాల్పడబోమంటూ పట్టుబడిన వారితో ప్రతిజ్ఞ చేయించారు. షీబృందాలకు చెందిన పోలీసులు ప్రజల్లో కలిసిపోయి సాధారణదుస్తుల్లో సంచరిస్తూ కంటికి కనిపించని విధంగా ఉండే అత్యాధునిక సాంకేతిక పరికరాలను వినియోగిస్తూ పోకిరీల చర్యలను నిక్షిప్తం చేస్తున్నారని తెలిపారు. ఈ దృశ్యాలు పోకిరీలకు న్యాయస్థానాల్లో శిక్షలు పడేవిధంగా దోహదపడుతాయని పేర్కొన్నారు. మహిళలు, విద్యార్థినుల పట్ల ఎక్కువగా వేధింపులు జరిగే ప్రాంతాలను గుర్తించడం జరిగిందని, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకనిఘాను కొనసాగిస్తున్నామని చెప్పారు. పట్టుబడిన పోకిరీలు సత్రవర్తన చెందకుండా ఇదేవిధమైన చర్యలకు మళ్ళీపాల్పడితే హిస్టరీషీట్లను తెరచి, నెలలో రెండురోజులపాటు పోలీస్‌స్టేషన్లలో హాజరయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో పట్టుబడిన 52మంది పోకిరీల్లో తీవ్రతను బట్టి నలుగురిపై కేసులను నమోదు చేయగా, 17మందిని సంబంధిత తహసిల్దార్‌ల వద్ద బైండోవర్ చేయించామని, మిగతా వారికి వారి కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరించడం జరిగిందని వివరించారు. కమిషనరేట్‌వ్యాప్తంగా షీబృందాలు అత్యంత చురుకుగా పనిచేస్తున్నాయని, షీబృందాల చర్యలతో మహిళలు, విద్యార్థినులపై జరిగే వివిధ రకాల వేధింపులు నియంత్రణలోకి వచ్చాయని తెలిపారు. స్మార్ట్‌ఫోన్ కలిగిఉన్న ప్రతిపౌరుడు హాక్ఐ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ యాప్‌లో మహిళల భద్రతకోసం ప్రత్యేక సదుపాయాలున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్, షీబృందాల ఇంఛార్జి దామోదర్‌రెడ్డి, ఎస్ఐ యం సురేందర్, ఏఎస్ఐ విజయమణిలతోపాటుగా షీబృందాలకు చెందిన పోలీసులు పాల్గొన్నారు.

కరోనా వ్యాక్సిన్ వేయించుకున్న ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల,జనవరి25(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో ప్రైవేటు దవాఖానల్లో కరోనా వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభమయ్యింది. ప్రైవేట్ హాస్పిటళ్ల వైద్యసిబ్బందికి కరోనా టీకా పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కరోనా టీకా తీసుకున్నారు. బుధ, శనివారాలు మినహా ప్రతి రోజు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగనుందని అధికారులు ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఐదువేల ప్రైవేటు దవాఖానల్లో టీకా పంపిణీ చేస్తున్నారు. దీనికోసం 179 కేంద్రాలను ఏర్పాటు చేశారు. వ్యాక్సిన్ కోసం ఇప్పటికే 1.54 లక్షల మంది సిబ్బంది కొవిన్ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేసుకున్నారు. ఇందులో అత్యధికంగా హైదరాబాద్‌లో 59 వేల మంది, అత్యల్పంగా ములుగు జిల్లాలో 53 మంది ఉన్నారు. 50కిపైగా సిబ్బంది ఉన్న ప్రైవేటు హాస్పిటళ్లలో అక్కడే వ్యాక్సినేషన్ ఇవ్వనున్నారు. 50కి తక్కువగా సిబ్బంది ఉంటే సమీపంలోని ప్రభుత్వ దవాఖానలో టీకా వేయడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు.

హామీల అమలులో కానరాని సంకల్పం

ప్రజలకు మేలు చేయని మోడీ తరహా రాజకీయాలు

న్యూఢిల్లీ,జనవరి25(ఆర్ఎన్ఎ): మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత ఈ ఆరేళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేసే సంకల్పం లోపించింది. ప్రధానంగా ధరల పెరగుదల విషయంలో పట్టింపు లేకుండా పోయాయి. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా వాటికి ధరలు దక్కడం లేదు. గోదాముల్లో ధాన్యం మగ్గుతుత్నా బయటకు రావడం లేదు. అలాగే దిగుమతులు కూడా తగ్గడం లేదు. కాంగ్రెస్ తరహా రాజకీయాలు చేస్తున్నారే తప్ప ఆదర్శ రాజకీయాలకు పెట్టింది పేరయిన బిజెపి ఇప్పుడా ముసుగు నుంచి బయటపడింది. ఇటీవలి పరిణామాలు కుటిల రాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. బిజెపి లాంటి పార్టీ ఇలాంటి రాజకీయాలు చేయడం వల్ల సహజంగానే దానికున్ని ఇమేజ్ కాస్తా కరిగిపోయేలా చేసింది. ఇటీవల గుజరాత్‌లో చోటుచేసుకున్న పరిణామాల వల్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్ఠ మసకబారినా, ప్రధానంగా బిజెపికి రాజకీయాలకు చెరగని మచ్చని తెచ్చి పెట్టాయి. పాలన ఎలా ఉన్నా అవినీతి రహితంగా సాగుతుందన్న పేరు వచ్చింది. అయితే అమాత్యుల విషయంలో మాత్రం అలాంటి అపప్రథ ఉండనే ఉంది. అవినీతి లేకున్నా అక్రమ రాజకీయాలు సాగుతూనే ఉన్నాయి. ఈ నాలుగేళ్లూ అవినీతి మరక అంటకుండా మోదీ దేశాన్ని పాలించారన్న ప్రశంసలు ఉన్నాయి. అయితే కాంగ్రెస్ తరహా రాజకీయాలకు పెద్ద ఎత్తున తెరతీసారు. గత నాలుగేళ్లుగా తనవైపు వేలెత్తి చూపే అవకాశం లేకుండా మోదీ జాగ్రత్తగా వ్యవహరించారు. తన వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకునేలా చేసుకున్నారు. అయితే పాలనలో మాత్రం అంతగా దూసుకుని పోవడం లేదు. ప్రధానంగా నోట్లరద్దు, జిఎస్టీతో ప్రజలకున్న ఆశలు అడియాశలయ్యాయి. అమిత్‌షా, మోడీ ద్వయం తమ కనుసన్నల్లో పార్టీ వ్యవహారాలను నడుపుతున్నారు. కాంగ్రెస్ విముక్త భారత్ లక్ష్యంగా చేస్తున్న రాజకీయాలు ఒక్కోసారి వెగటుగా ఉంటాయనడానికి ఇటీవలి పరిణామాలు ఉదాహరణగా చెప్పుకోవాలి. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసే క్రమంలో చేస్తున్న పనులన్నీ దేశహితం కోసమేనని సరిపెట్టుకోలేం. అలాగే గతంలో మీరు చేయలేదా అని ఎదురుదాడి చేయడం ఇటీవల అలవాటయ్యింది. మిగతా నాయకులకు, మిగతా పార్టీలకు, భారతీయ జనతా పార్టీకి చెందిన మోదీ,షాలకు కూడా తేడా లేదని ప్రజలు గుర్తించారు. ఈ క్రమంలోనే తప్పటడుగులు వేస్తున్నారు. దేశమంతటా అన్ని రాష్ట్రాలలో భారతీయ జనతాపార్టీ పతాకం రెపరెపలాడా లన్నది ఈ ఇరువురి నాయకుల కోరిక! ఈ కారణంగానే ఇప్పుడు దక్షిణాదిపై దృష్టిపెట్టారు. తమిళనాడులో వళనిస్వామి ప్రభుత్వాన్ని బుట్టలో వేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీతి వాక్యాలు వల్లె వేస్తోంది గానీ దేశ రాజకీయాలు ఇవ్వాళ ఇంతలా భ్రష్టుపట్టిపోవడానికి ఆ పార్టీనే ప్రధాన కారణం. గతంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కూడా అనేక అడ్డదారులు తొక్కింది. రాష్ట్రాలలో అధికారం నిలబెట్టుకోవడం కోసం లేదా అధికారంలో ఉన్న ఇతర పార్టీల ప్రభుత్వాలను కూల్చడం కోసం కాంగ్రెస్ పార్టీ చేయని అరాచకం లేదు.ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ ఆ తరహా రాజకీయాలనే నడుపుతున్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడంలో గానీ, ప్రభుత్వ ఏజెన్సీలను దుర్వినియోగం చేయడంలో గానీ కాంగ్రెస్ ఎప్పుడూ ముందుండేది. ఇప్పుడు అదే పంథాను బిజెపి అనుసరిస్తోంది. మొత్తంగా బిజెపి కాంగ్రెస్‌కన్నా భిన్నం కాదని తేలిపోయింది.

పంచాయితీ ఎన్నికల్లో పట్టుకు టిడిపి యత్నం

సుప్రీం తీర్పుపైనే వైకాపా నేతల చూపు

అనంతపురం,జనవరి25(ఆర్ఎన్ఎ): ఈపంచాయతీ ఎన్నికలను ప్రధాన ప్రతిపక్ష పార్టీ టిడిపి ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నది. ఈ ఎన్నికలకు కూడా అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంటోంది. బీజేపీ, జనసేన, వామపక్షాలు సైతం పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉవ్విళ్లూరుతున్నాయి. గ్రామాల్లో పాగా వేయాలన్న దిశగా ఆయా పార్టీల నేతలు అడుగులు వేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటేందుకు అధికార వైసీపీ, ప్రధాన ప్రతిపక్షమైన టీడీపీ నువ్వా.. నేనా అన్న రీతిలో తలపడనున్నాయి. పంచాయతీ ఎన్నికలు దాదాపుగా జరుగుతాయనే అభిప్రాయం వెజార్టీ వర్గాల నుంచి వ్యక్తమవుతున్న నేపథ్యంలో బలమైన అభ్యర్థులను రంగంలో దించేందుకు వ్యూహరచనకు పదును పెట్టడంలో నిమగ్నమయ్యారు. ఆ మేరకు పంచాయతీల వారీగా అభ్యర్థుల వివరాలను సేకరించే పనిని స్థానిక నేతలకు అప్పగిస్తూ ఆయా పార్టీల ముఖ్య నేతల నుంచి మౌఖిక ఆదేశాలు అందినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆయా పార్టీల స్థానిక నేతలు అభ్యర్థుల వేట కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. నోటిఫికేషన్ వెలువడిన తరువాత నామినేషన్ల స్వీకరణకు మూడ్రోజులే గడువుండటంతో అభ్యర్థుల ఖరారుపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించారు.తాజా ఎన్నికల్లోనూ సర్పంచ్ స్థానాలను నిలబెట్టుకోవాలనే వ్యూహంతో టీడీపీ ముఖ్య నేతలు బలమైన అభ్యర్థులను రంగంలోకి దించేలా కసరత్తు చేస్తున్నారు. అధికార మార్పిడి తరువాత.. తొలిసారిగా జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో పట్టు నిలుపుకోవాలనే దిశగా టీడీపీ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ ఎన్నికలపై అధికార పార్టీలో ప్రస్తుతం సందిగ్ధత కొనసాగుతున్న నేపథ్యంలో అభ్యర్థుల ఖరారుపై పెద్దగా దృష్టి సారించలేదన్న అభిప్రాయం ఆ పార్టీ వర్గాల నుంచే వినిపిస్తోంది. గత ఎన్నికల రిజర్వేషన్లనే తాజా ఎన్నికల్లోనూ నిర్వహిస్తున్న క్రమంలో ఇదివరకూ ఎవరైతే సర్పంచ్‌లుగా పోటీచేసి, విజయం సాధించారో వారిని మరోసారి పోటీ చేయిస్తే ఎలా ఉంటుందన్న యోచనలో ఆయా పార్టీలున్నట్లు తెలుస్తోంది.

ఇకపోతే పంచాయతీ ఎన్నికలు షెడ్యూల్ మేరకే జరుగుతాయన్నది రాజకీయ, మేధావి వర్గాల అభిప్రాయం. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ససేమిరా అంటోంది. అదేబాటలో రాష్ట్ర ఉద్యోగ సంఘాలు నడుస్తున్నాయి. దీంతో ఎన్నికల నిర్వహణపై ఉత్కంఠ వీడట్లేదు. మరోవైపు పంచాయతీ ఎన్నికల నిర్వహణకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో ఇసి నోటిఫికేషన్ కూడా ఇచ్చింది. దీంతో విపక్ష పార్టీల్లో వేడి రాజుకుంటోంది. ఆ పార్టీలకు పంచాయతీ ఎన్నికల సెగ తగులుతోంది. అధికార పార్టీలో మాత్రం ఎన్నికల వేడి కనిపించట్లేదు. శ్రేణులు నిస్తేజంగా ఉన్నాయి. పంచాయతీ ఎన్నికలను రద్దు చేయాలని హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకెళ్లిన నేపథ్యంలో ఆ తీర్పు కోసం అధికార పార్టీ వేచి చూస్తుండటమే ఇందుకు ప్రధాన కారణమని భావిస్తున్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలా? వద్దా...? అనే విషయంపై సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పును వెలువరిస్తుందని అందరూ భావిస్తున్నారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఇసి నోటిఫికేషన్ మేరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాల్సిందేనని అధికార వైసీపీ మినహా రాజకీయ పార్టీలన్నీ సంసిద్ధతను ఇప్పటికే వ్యక్తపరిచాయి. పంచాయతీ ఎన్నికలు నేరుగా ఆయా పార్టీల గుర్తులపై కాకున్నప్పటికీ.. పరోక్షంగా రాజకీయ పక్షాల మధ్యే సాగుతాయనటంలో సందేహం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ ప్రాబల్యాన్ని మరింత పెంచుకునేందుకు ఈ ఎన్నికలు దోహదపడతాయని అన్ని రాజకీయ పక్షాలూ బలంగా నమ్ముతాయి. షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతా ల్లో ఎన్నికల కోడ్‌ను అమలు చేసే విషయంలోనూ డోలాయమానంలో పడ్డారు. ఎన్నికల కమిషన్ మాత్రం విగ్రహాలకు ముసుగులు వేయటంతోపాటు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పోస్టర్లను తొలగించాలని ఇప్పటికే ఆదేశించింది. జిల్లాలో వాటిని అమలు చేసే విషయంలో అధికారుల పరిస్థితి అటు నుయ్యి.. ఇటు గొయ్యి.. అన్న చందంగా మారింది. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా, బ్యాలెట్లు, నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పన తదితర అంశాలపై లోగుట్టుగా సమీక్షిస్తున్నట్లు సమాచారం. ఏదేమైనప్పటికీ జిల్లా యంత్రాంగాన్ని పంచాయతీ ఎన్నికలు సంకట స్థితిలో పడేశాయనటంలో సందేహం లేదు.

పత్తిపంట నుంచి పసుపు వైపు మళ్లుతున్న రైతులు

శాస్త్రవేత్తల సూచనలతో పంటమార్పిడికి యత్నాలు

పసుపు సాగుకు అనుకూలంగా నేలలు,వాతావరణం

ఆదిలాబాద్,జనవరి25(ఆర్ఎన్ఎ): జిల్లా వ్యాప్తంగా రైతులు అధిక శాతం పత్తి పంట సాగువైపే మొగ్గు చూపేవారు. పత్తి పంటలో తీవ్ర నష్టాలను చవిచూస్తున్నరైతన్నలు పంట మార్పిడికి మొగ్గు చూపుతున్నారు. ఏటా ఒకే పంట వేయకుండా పంటి మార్పిడితో అధిక దిగుబడి పొందవచ్చని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. జిల్లాలో మూడు నాలుగు సంవత్సరాలుగా పసుపు పంటను వేస్తున్నారు.

జిల్లాలోని తాంసి, తలమడుగు, జైనథ్, బేల, గుడిహత్నూర్, ఇంద్రవెల్లి, ఇచ్చోడ, బజార్హత్నూర్, బోథ్ తదితర ప్రాంతాల్లో పసుపు పండిస్తున్నారు. అయితే తాంసి, తలమడుగు మండలాల్లోని రైతులు పసుపు పంట సాగుకు అధికంగా మొగ్గుచూఎ్తున్నారు. తలమడుగు మండలానికి చెందిన రైతులు తక్కువ నీటితో డ్రిప్‌ను ఉపయోగించి కట్టలపై పసుపును పండించడంతో అధిక దిగుబడితోపాటు ఆర్థికంగా లాభాలు గడిస్తున్నామని రైతులు తెలిపారు. జిల్లా కేంద్రంలో పసుపు పంట మార్కెట్ సౌకర్యాన్ని కలిపిస్తే మరికొంత మంది రైతులు పసుపు పంట పండించేందుకు ముందుకు వచ్చే ఆస్కారం ఉందంటున్నారు. గతంలో తలమడుగు రైతులు పండించిన పసుపు పంటను నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల రైతులే కాకుండా మంత్రులు, జిల్లాస్థాయి అధికారులు పసుపు పంటను పరిశీలించి యాజమాన్య పద్ధతులను, రైతులు సాధిస్తున్న దిగుబడులను తెలుసుకొని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నూతన సాంకేతిక పద్ధతుల తోపాటు రైతుల అనుభవంతో పంటలను సాగు చేస్తే రైతులు మరింత ముందుకు వెళ్లవచ్చని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. ఈ పంటలో లాభాలు ఉన్నప్ప టికీ మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేసేందుకు ఆ జిల్లా ఎంపీ ధర్మపురి అర్వింద్ ప్రయత్నాలు చేసినప్పటికీ పసుపు బోర్డు ఏర్పాటు కాలేదు. దీంతో రైతులు మహారాష్ట్ర, వరంగల్, నిజామాబాద్ తదితర సుదూర ప్రాంతాలకు తీసుకెళ్లి పంటను విక్రయించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీంతో రవాణా ఖర్చులు భారంగా మారుతోంది. ఒక్కో రైతు వందలాది క్వింటాళ్ల పసుపును పండిస్తున్నప్పటికీ మార్కెట్ సౌకర్యం లేనికారణంగా ఇబ్బందులు తప్పడం లేదు. అయితే జిల్లాలో పసుపు పంటకు నేలలు, వాతావరణం అనుకూలించడంతో ఈసారి దిగుబడి పెరిగే అవకాశముంది. అయితే ఈ ఏడాది కరోనా కారణంగా పంట సాగు విస్తీర్ణం తగ్గింది. గతేడు జిల్లా వ్యాప్తంగా 500 ఎకరాల్లో పంటను సాగుచేయగా ఈ యేడు కేవలం 350 ఎకరాల్లో సాగు చేశారు. క్వింటాలు పసుపు ప్రస్తుతం మద్దతు ధర రూ.5,000 ఉండ గా భవిష్యత్తులో పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు చెపుతున్నారు. అయితే పంటను విక్రయించేందుకు స్థానికంగా మార్కెట్ సౌకర్యం లేక అవస్థలు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం పసుపు పంట ఉత్పత్తులు చేతికి వస్తున్నందున రైతులు పంటకు మద్దతు ధర కోసం ఎదురు చూస్తున్నారు. దగ్గర మార్కెట్ సౌకర్యం ఉంటే గిట్టుబాటు ధర పొందే వారమని, ఆ సౌకర్యం లేకపోవడంతో ఇతర ప్రాంతాల్లోకి తీసుకెళ్లి వారిచ్చిన ధరకు విక్రయించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని పసుపు పంట సాగును విస్తరించి జిల్లా కేంద్రంలో పసుపు విక్రయించేందుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని రైతులు కోరుతున్నారు.

దేశానికి దిక్సూచిగా తెలంగాణ అభివృద్ధి

ఎక్కడా లేని విధంగా అనేక కార్యక్రమాలు

టిఆర్ఎస్‌లో చేరిన నేతలకు కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి హరీష్ రావు



సంగారెడ్డి,జనవరి25(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశానికి దిక్సూచిగా మారాయని మంత్రి హరీశ్ రావు అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డులు, వైకుంఠ ధామాలు, నర్సరీ, చెత్త సేకరణకు వాహనాలు, ప్రకృతి వనాలు, ప్రతి నెలా పల్లె ప్రగతి కింద నిధులు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు.

ఈ ప్రాంతంలో గత 70 ఏండ్లలో జరగని అభివృద్ధి టీఆర్ఎస్ ఆరేండ్ల పాలనలో జరుగుతున్నదని తెలిపారు. సదాశివపేటలో పలువురు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, బీజేపీ నాయకులు మంత్రి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని చెప్పారు. ఆపార్టీ అధికారంలో లేదని.. భవిషత్‌లో వచ్చే అవకాశం కూడా లేదన్నారు.

గ్రామాలు, పట్టణాల్లో గుణాత్మకమైన మార్పు వచ్చిందని వెల్లడించారు. ఈ మార్పులను చూసి కాంగ్రెస్, బీజేపీల నుంచి అధికార పార్టీలో చేరుతున్నారని వెల్లడించారు. సదాశివపేటలో రూ.32 కోట్లతో మిషన్ భగీరథ పనులు జరుగుతున్నాయని తెలిపారు. సంగారెడ్డి, సదాశివపేట పట్టణాలకు పట్టణ ప్రగతి కింద ప్రతీ నెలా నిధులను ప్రభుత్వం ఇస్తున్నదని చెప్పారు.

సదాశివపేట బస్టాండ్ అభివృద్ధికి ఇటీవలే రూ.20 లక్షలు విడుదల చేశామన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని వెల్లడించారు. అంతకుముందు జిల్లాలోని కందిలో ఓ ప్రైవేట్ దవాఖానలో క్యాథ్ ల్యాబ్ విభాగాన్ని ప్రారంభించారు. కార్పొరేట్ వైద్యం ప్రజలకు అందేలా ఉండాలన్నారు. ఈ దిశగానే తమ ప్రభుత్వం పని చేస్తున్నదని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాల్లో తాలూకా స్థాయి వరకు కార్పొరేట్ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.

కేరళలో విదేశీ కరెన్సీ స్వాధీనం

తిరువనంతపురం,జనవరి25 (ఆర్ఎన్ఎ):: కేరళలోని త్రిస్సూర్ జిల్లాలో కస్టమ్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. గురువయూర్‌లోని ఈస్ట్ నాడాలో ఓ ఫారెన్ ఎక్స్ఛేంజ్ ఏజెన్సీలో సోదాలు చేశారు. అక్కడున్న రూ. 1.28 కోట్ల విలువ చేసే విదేశీ కరెన్సీని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సరైన పత్రాలు లేకుండా అక్రమంగా దాచిన రూ. 44.56 లక్షల ఇండియన్ కరెన్సీని కూడా సీజ్ చేశారు అధికారులు. ఈ ఏజెన్సీకి ఎలాంటి గుర్తింపు లేదని అధికారులు తేల్చారు. ఏజెన్సీ నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల పరిణామాలు బాధాకరం

-ప్రభుత్వ సహాయనిరాకరణ బాధాకరం: నక్కా ఆనంద్ బాబు

గుంటూరు,జనవరి25(ఆర్ఎన్ఎ): స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు చాలా బాధాకరంగా ఉన్నాయని టీడీపీ నాయకుడు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. పంచాయతీ ఎన్నికలను నిర్వహించడానికి ఎస్ఈసీ నోటిఫికేషన్ ఇస్తే ఎన్నికల సంఘానికి ప్రభుత్వం సహాయ నిరాకరణ చేస్తోందని నక్కా విమర్శించారు. స్వతంత్ర వ్యవస్థలను ప్రభుత్వం కంట్రోల్ చేయాలని చూడడం దారుణమని ఆయన ఆరోపించారు. కరోనా తర్వాత చాలా చోట్ల ఎన్నికలు జరిగిన విషయం వైసీపీ ప్రభుత్వానికి తెలియదా అని సీఎం జగన్ ను నక్కా ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని హైకోర్టు ఆదేశించినా ప్రభుత్వం తోసిపుచ్చడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలలో పోటీ చేయడానికి టీడీపీ సిద్ధంగా ఉందని ఆనందబాబు తెలిపారు. ఎన్నికలలో టీడీపీదే విజయమని ఆయన పేర్కొన్నారు.

ప్రారంభమైన శంబర పోలమాంబ జాతర

విజయనగరం,జనవరి25(ఆర్ఎన్ఎ): శంబర పోలమాంబ జా



"మహాత్మా" రా దిగిరా ఈ భువిపైకి దిగిరా !

భారత దేశం యావత్తు ప్రజానీకం నేడు జనవరి 26న 71వ గణతంత్ర దినోత్సవ సంబరాలు జరుపు కుంటున్న వేళ... ఈ రోజును ఇంత ఘనంగా నిర్వహిం చుకునేందుకు కారణం ఏమిటో, కారకులు ఎవరో వారిని తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

భారతదేశ యావత్ ప్రజానీకం గణతంత్ర దినోత్సవ (రిపబ్లిక్ డే) సంబరాలు జరుపుకుంటున్న నేపథ్యం. గత ఏడాది ప్రపంచ వ్యాప్తంగా కరోనా కోవిడ్ 19 విజృంభించి జనజీవితం అస్తవ్యస్తం చేసిన సంగతి విదితమే. నేడు భారతదేశం లో తయారైన కరోనా వ్యాక్సిన్ ఈ జనవరి, 12 వ తేదీ నుంచి ప్రజలకు అందించే దిశగా అడుగులు వేస్తూ, ముందుగా కరోనా వారియర్స్ కరోనా బాధితులకు సేవ చేస్తున్న ఆసుపత్రి సిబ్బంది, ఇందులో భాగస్తులైన ఇతరులకు అంచెలవారీగా కరోనా వ్యాక్సిన్ అందించడమే కాకుండా ఇతర దేశాలకు సైతం పంపిణి చేస్తుండటం ముదావహం. అంతే కాకుండా భారత్ సరిహద్దు ప్రాంతాలలో ఉన్న సైనిక వర్గం క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు అహర్నిసలు దేశం కోసం పాటుపడుతూ, పొంచిఉన్న డ్రాగన్ సైనికులు (చైనా), ఇంకా ఇతర దేశాల వల్ల కలిగే పొంచియున్న విపత్తును సైతం వారి కుటిల పన్నాగాన్ని త్రిప్పికొడుతూ, మనందరి కోసం నిరంతరం రేయింబగళ్లు కఠోర శ్రమ పడుతూన్న ఆ మహాయోధులకు జాతి యావత్తు ఈ రిపబ్లిక్ డే రోజు శాల్యూట్ చేయడం మనందరి కర్తవ్యం.

చరిత్ర :

భారత దేశానికి స్వాతంత్యం రాక మునుపు విదేశీయులు పాలిస్తూన్న కాలంలో ప్రజలలో భయం, భయం బ్రతుకు భయం ప్రభుత్వం పేరు వింటేనే భయం, ప్రజలలో అభద్రతా భావంతో బ్రతుకు నీడుస్తున్న తరుణంలో ప్రజలలో ఆ భయాన్ని పోగొట్టటానికే ప్రముఖ జాతీయ నాయకులంతా కలిసి కట్టుగా గాంధీజీ నాయకత్వంలో నడుం బిగించి నియంతృత్వపు నియమాలను అతిక్రమించి, ప్రజలందరూ సంఘటితంగా ఉద్యమించారు. ప్రజలందరూ భాగస్వాములయ్యారు. మేము సైతం అంటూ చేయూత నిచ్చి ముందుకురికారు. అదిగో లక్షల కొలది ప్రజానీకం ... రక్తం ఉడుకెత్తించే ఉపన్యాసాలు... వందే మాతరం, ... వందే మాతరం అంటూ నినదించారు. వందల ఏండ్లుగా బానిసత్వంలో బాధలు పడుతున్న దేశ భక్తులు తమ సర్వస్వం ధారబోసి, స్వాతంత్ర్య సంగ్రామంలో దూకి, సత్యాగ్రహోద్యమాలలో లాటి దెబ్బలు తిని, కారాగారాల్లో మ్రగ్గి, వురి త్రాళ్లతో ఉయ్యాలలూగి, స్వతంత్ర జాతిగా మనల్ని రూపొందించారు. ఈ దేశం ప్రజలందరి సొత్తు. దీని మీద అధికారం అందరిదీ. ఈ నిజాన్నీ మనం ఆచరణ లో చూపడానికే ఇక్కడ ఏర్పాటు చేసుకున్నాం. అకుంఠిత దీక్షతో, మట్టి బొమ్మలాంటి మానవాళి లోంచి మాహా మనీషులను సృష్టించి, జాతికి వీరరసం మెక్కించి, అమితమైన చతురతతో, అనన్యసామాన్య సమయస్ఫూర్తితో కుటిల నియంతల విదేశీ పాలన నంతం చేసిన కర్మవీరులు ఛత్రపతి శివాజీ, ఒకటి కాదు, రెండు కాదు ఏండ్లు / కొన్నేండ్లు పోరాటం సాగించిన రాణా ప్రతాప్, అజ్ఞానాంధకారం మునిగియున్న భారతీయులలో విజ్ఞాన కాంతుల్ని, విభజించి పాలించిన ఆంగ్లేయుల కుటిల నీతిని, దేశమంతా గాంధీమహాత్ముడి అడుగు జాడల్లో నడిచింది. ఆయన పిలుపు నిస్తే స్పందించింది. ఆదేశిస్తే శిరసావహించింది. నూలు వడికింది. ఖద్దరు కట్టింది. జైలు బాట పట్టింది. ప్రాణ త్యాగాలకు సిద్ధపడింది. అపూర్వ సత్యాగ్రహ సమరంలో, అహింసా విధానంతో అంతం చేసి, మన దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నాం. భారత ప్రజలమైన మేము భారత దేశాన్ని సర్వ సత్తాక, స్వామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలతో స్వాతంత్రాన్ని అంతస్తుల్లోనూ, అవకాశాల్లోను సమానత్వాన్ని చేకూర్చుటకు, అందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభాతృత్వాన్ని పెంపొందించడానికి, 1949 నవంబర్ 29 న మన రాజ్యాంగ పరిషత్తులో ఎంపిక చేసికొని శాసనంగా, మన రాజ్యాంగాన్ని ఏర్పాటుకు విదేశీ ప్రభుత్వాల నుండి తీసుకున్నట్లుగాను పేర్కొన్నారు. ప్రాథమిక హక్కులు – అమెరికా, ఫెడరల్ సిస్టం–ఇంగ్లండు, ఎమర్జెన్సీ విధానం – జర్మనీ, ఆదేశ సూత్రాలు – ఐర్లండ్, రాజ్యాంగ సవరణ – దక్షిణాఫ్రికా ఎలెక్టడ్ ప్రెసిడెంట్ – ఐర్లండు మొదలైన వాటి నుండి మన దేశానికి ఆ నాటి మన దేశ ప్రజలకు అనువైన ప్రమాణాలను ఆధారంగా చేసుకున్నట్లు చరిత్ర చెబుతోంది. 1950 జనవరి 26 గురువారం ఉదయం పది గంటల 18 నిమిషాల సమయంలో మన భారతదేశం సర్వ సత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ప్రకటితమైనది. ఎనిమిది నిమిషాల పాటు హర్షధ్వానాల అనంతరం 10 గంటల 26 నిమిషాలకు భారతదేశ తొలి అధ్యక్షుడుగా డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ ప్రమాణ స్వీకారం చేసారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులకు మన రాజ్యాంగం రూపురేఖలు దిద్దుకున్నది. మొదట మన రాజ్యంగంలో 395 ప్రకరణలు, 8 షెడ్యూళ్లుతో తయారు చేశారు. ప్రస్తుతం మన రాజ్యంగంలో 444 ప్రకరణలు, 12 షెడ్యూళ్లు తో ప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగాలలో ఒకటిగా గుర్తింపు పొందాం. భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చుదాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు. భారత రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు. జనవరి 26 నే ఇందుకు ఎంచుకోవడానికి చారిత్రికమైన కారణం ఉంది. 1930లో భారత జాతీయ కాంగ్రెస్ సంపూర్ణ స్వరాజ్యన్ని ఆ రోజే ప్రకటించుకుంది. అందుకు సంపూర్ణ స్వరాజ్యమైన రాజ్యాంగం అమలు ఈ రోజున చేయాలని నిర్ణయించారు. భారతదేశానికి సంబంధించిన మూడు జాతీయ సెలవుదినాల్లో ఇది కూడా ఒకటి. ఇది కాక భారత స్వాతంత్ర్య దినోత్సవం, గాంధీ జయంతి మిగిలిన రెండు జాతీయ సెలవులు. 1950 జనవరి 26 న భారతదేశానికి రాసుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చింది. భారతదేశంలోని అన్ని ప్రాంతాల నుంచి గెలుపొందిన రాజనీతివేత్తలు, రాజకీయ నేతలు, వివిధ రంగాల నుంచి నామినేట్ చేసిన నిపుణులు కలిసి భారత రాజ్యాంగాన్ని చర్చలు, నిర్ణయాల ద్వారా రాశారు. 1946 నుంచి 1949 వరకూ ఈ బృందం భారత పార్లమెంటు హాలులో సమావేశమై చర్చలు చేశారు. జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా జరుపుకొన్నారు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు. (3) ఆ రోజును స్వాతంత్ర్య దినోత్సవంగా వ్యవహరించారు. ఐతే దేశ స్వాతంత్ర్య దినం బ్రిటీషర్లు స్వయంగా నిర్ణయించడంతో నెహ్రూ తదితర జాతీయోద్యమనేతలు జనవరి 26ను దేశ గణతంత్ర దినోత్సవంగా చేశారు.

వేడుకలు:

మొదటి గణతంత్ర దినోత్సవాన్ని 1950లో జరిగింది. అప్పటినుండి ప్రతి సంవత్సరం ఇది జరుగుతుంది. గణతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ప్రభుత్వం, ప్రజలు ఘనంగా నిర్వహిస్తూంటారు. జనవరి 26 తేదీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ సెలవు దినంగా ప్రకటిస్తారు. దేశరాజధాని న్యూఢిల్లీలో జెండా ఎగరేసి ప్రసంగిస్తారు. విశాలమైన గ్రౌండ్‌లో దేశంలోని ఎన్నెన్నో రాష్ట్రాలను, ప్రభుత్వ శాఖలను ప్రతిబింబేందుకు వీలుగా వివిధ రాష్ట్రాల చిహ్నాలతో పెరేడ్ చేయిస్తారు. 2015 గణతంత్ర దినోత్సవంలో ముఖ్య అతిథిగా అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో అమెరికా అధ్యక్షుడు పాల్గొనడం విశేషం. ఈ సంవత్సరం కరోనా నేపథ్యం విదేశాల నుండి ముఖ్య అతిథిని ఆహ్వానించలేకపోవడం అన్నది బొగట్టా. పెరేడ్ రాష్ట్రపతి భవనం నుండి రాజ్‌పథ్ వెంట ఇండియా గేట్ వరకు కవాతు చేస్తుంది. ఇది భారత రాష్ట్రపతి జాతీయ జండాను ఎగరవేయడంతో ప్రారంభమవుతుంది. దీని తర్వాత సైన్యం, నావికా దళం, వైమానిక దళం యొక్క అనేక రేజిమెంట్లు నుండి వారి బృందాలతో కవాతు చేస్తారు. రాష్ట్రాలు వారి సంస్కృతిని తెలుపుతూ వివిధ రాష్ట్రాల నుండి ప్రాధాన్యత చూపించుకునే రంగురంగుల శకటాలు తమ రాష్ట్ర ప్రాముఖ్యతను తెలిపే విధంగా అలంకరించి ప్రదర్శిస్తారు. 29వ రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ రాష్ట్ర శకటం తొలిసారిగా గణతంత్ర వేడుకల్లో పాలుపంచుకొంది. సైనిక, వాయు, నౌకా దళాలకు చెందిన పూర్తిస్థాయి మహిళా దళాలు రాజ్‌పథ్లో కవాతు చేస్తుంటాయి. తీర ప్రాంత రక్షణ, జలాంతర్గాములను పేల్చివేసే శక్తిగల పీ–81, అడ్వాన్స్ ఎయిర్ ఫైటర్ ఎంఐజీ–29 కే యుద్ధ విమానాలు ఇంకా ఇతర కొత్త కొత్త విమానాలు పెరేడ్‌లో పాల్గొంటాయి.

భారత్ యావత్ గణతంత్ర వేడుకల్లో:

ఆ నాటి నుండి ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ప్రభుత్వం, ప్రజలు ఘనంగా నిర్వహిస్తూంటారు. దేశరాజధాని న్యూఢిల్లీలో గౌరవనీయులైన దేశ ప్రథమ పౌరుడు రాష్ట్రపతి జెండా ఎగరేసి ప్రసంగిస్తారు. విశాలమైన గ్రౌండ్‌లో దేశంలోని ఎన్నెన్నో రాష్ట్రాలను, ప్రభుత్వ శాఖలను ప్రతిబింబేందుకు వీలుగా వివిధ రాష్ట్రాల చిహ్నాలతో పెరేడ్ చేయిస్తారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా, ప్రత్యేక సందర్భాలలో రాష్ట్ర ప్రథమ పౌరుడు గౌరవనీయులు గవర్నర్ పెరేడ్ నిర్వహిస్తారు. రిపబ్లిక్ డే రోజు ప్రతి భారతీయుడు హృదయం స్వాతంత్ర్యం సాధించిన అమృత ఘడియలను ఆస్వాదిస్తూ, ఉప్పొంగి అంబరాన్ని తాకే సంబరాలతో సందడి చేస్తుంటారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులలో విద్యార్థి దశ నుండి జాతీయ స్ఫూర్తి నింపే కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాలలో జండా వందనం నిర్వహిస్తూ, మొత్తం దేశంలోని ప్రజలంతా ఆనందంగా "రిపబ్లిక్ డే" ఉత్సవాన్ని జరుపుకుంటారు. అంతటితో సరిపోతుందా?

ప్రస్తుతం జరుగుతున్నదేమిటి?

ఆనాడు స్వాతంత్ర సంగ్రమంలో ప్రాణాలు అర్పించిన జాతీయనాయకులెందరో, ఎందరెందరో, వారందరికి వందనాలు. నాటి స్వాతంత్ర సంగ్రామంలో జాతీయోద్యమనేతగా నాడు మహాత్మగాంధీ పాటించిన ఉన్నత విలువలకు తిలోదకాలేనా? మరి ఇప్పుడు మహాత్మా గాంధీ దార్లోనే నడుస్తున్నామా? ఆయన సిద్ధాంతాలు అనుసరిస్తున్నామా? ఇన్ని ఏండ్ల స్వతంత్ర భారతంలో గాంధీయిజం ఆనవాళ్లు కనబడుతున్నాయా? మతం పేరుతో జరుగుతున్న మారణ హోమాల్ని చూడలేక గాంధీజీ నీ మనస్సు తల్లడిల్లింది, చేయని తప్పుకు శిక్ష విధించుకుని నిరాహారదీక్ష చేసావు. నిద్ర మానుకున్నావు. పాదరక్షలు ధరించకూడదని నియమం పెట్టుకుని ముళ్ల బాటలో రాళ్ల దారిలో ఎన్నో మైళ్ళు నడిచావు. మహాత్మా నీ నాయకత్వంలో స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న దేశంలో నీ ఆలోచనలు, ఆచరణలో అణుమాత్రం కూడా కనిపించకుండాపోయాయి. నువ్వు పాటించిన విలువలకు తిలోదకాలు ఇచ్చేసారు. ఈ దేశానికి నీ పేరు కావాలి, ఓట్లు పడటానికి. నీ బోధనలు కావాలి. వేదికల మీద. నిన్ను బొమ్మగా ఆరాధించడానికే తప్ప ఆచరించడానికి మనస్సు రావడం లేదు మాకు. మా నాయకుల లక్ష్యం ఒకటే. ఎన్నికల్లో గెలవడం, ఎన్ని కోట్లు ఖర్చు అయినా సరే, ఎంత మద్యం పోయించి అయినా సరే, ఎన్ని అబద్ధాలు చెప్పి అయినా సరే, ఒక్కొక్క వర్గంగా చీల్చి, విద్వేషాలు రగిలించి, కులాల్ని విడగొట్టి ఓట్లు సంపాదించడమే ప్రామాణికం తప్ప జాతి మొత్తం కులాలుగా, మతాలుగా. విడిపోయిన మాకు పట్టదు మహాత్మా గెలవాలి, గెలిచి తీరాలి. ఆ పైన అవినీతి సామ్రాజ్యం నిర్మించుకోవాలి. తరాలు, తరాలు తరగని సంపదలకు వారసులు కావాలి. రోజుకో రైలు పట్టాలు తప్పి ప్రమాదాలు జరుగుతున్నా, నిమిషానికో రోడ్డు ప్రమాదం, ప్రారంభోత్సవానికి ముందే వంతెనలు ఆనవాళ్లు కూడా మిగలకుండా కూలిపోతుంటాయి. అవేమి మాకు పట్టవు మహాత్మా! మా నేతల నీతి, తిడితే తిట్టనివ్వండి. నవ్వితే నవ్వనివ్వండి. మా వాటాలు మాకు కావాలి. మా అవినీతి సంచులు నిండాలి. ఇది మా నేతల నీతి. అదుపులేని అవినీతి. దేశం హద్దులు మరింత దాటక ముందే రా దిగి రా! "మహాత్మా" రా దిగిరా ఈ భువిపైకి దిగిరా!

–శారద శృంగేరి
9490261119
ఎం.ఏ రాజనీతి & ప్రభుత్వ పాలన శాస్త్రం
(పి.హెచ్‌డి.) జర్నలిజం

టెక్నికల్ కమిటి సెమినార్‌లో వేములవాడ విద్యార్థులు ప్రతిభ

రాజన్న సిరిసిల్లా, జనవరి 25 (నేటినిజం ప్రతినిధి):కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా (కాయ్) ఆధ్వర్యంలో కరీంనగర్ ఇందిరా గార్డెన్లో కరాటే క్రీడాకారులకు టెక్నికల్ కుమిటీ సెమినార్ శని, ఆదివారం నిర్వహించారు . ముఖ్య అతిథిగా జాతీయ ప్రధాన కార్యదర్శి రజనీష్ చౌధురి పాల్గొని క్రీడాకారులకు కుమిటి మెళ కువలు నేర్పించారు.ఈ సెమినార్లో వేములవాడ ఒకి నావ మార్షల్ ఆర్ట్స్ చెందిన ఏం ఎ .ఫర్హాన్ అబ్బాసీ,కొప్పురోహిత్, ఎండీ. అఫ్సర్,ఎ. సహజ్ ఓంకార్, తీగల నాగార్జున్ ,ప్రతిభ కనబరిచారు వీరికి కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి రజనీ ష్ చౌదరి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. తెలంగాణ అసోసియేషన్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కరాటే అధ్యక్షుడు పురణంవెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఇప్ప శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు కొండదేవయ్య,ప్రధాన కార్యదర్శి ఎంఏ. మన్నాన్ వీరికిఅభినందించారు

ఉమ్మడి జిల్లాలో పులి..చిరుతల దాడులు

వరుస ఘటనలతో ప్రజల్లో ఆందోళన

ఆదిలాబాద్,జనవరి25(ఆర్ఎన్ఎ): ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చిరతలు, పులులు అలజడి సృష్టిస్తున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. వరుస ఘటనలతో బయటకు రావాలంటేనే పలు గ్రామాల ప్రజలు భయపడుతున్నారు. చిరుత దాడిలో జింక మృతి చెందిన ఘటన నిర్మల్ జిల్లాలో జరిగింది. భైంసా మండలం పొంగ్రి పరిసరాల్లో ఈ ఘటన జరిగింది. రాత్రి చిరుత సంచిరించినట్లు గ్రామస్తులు తెలిపారు. చిరుత దాడితో సమీప గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఘటనపై అటవీ అధికారులు విచారణ చేస్తున్నారు. కొమురంభీం జిల్లాలోని సిర్పూర్(టి) – కాగజ్ నగర్ అటవీ ప్రాంతంలో పులి సంచారం కలకలం రేపుతోంది. పులి అటవీశాఖ అధికారులు విస్తృతంగా గాలిస్తున్నారు. పులి సంచారం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచనలు జారీ చేశారు. ఇకపోతే భైంసా రూరల్ మండలంలోని పొంగ్రి గ్రామ సమీపంలో ఆదివారం పంట చేనులో జింకపై చిరుత దాడి చేయడంతో గ్రామంలోని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. చనిపోయిన జింక మృతదేహంపై గాయాలు కనిపించడంతదో చిరుత దాడి చేసిందని గ్రామస్థులు ఆందోళలనకు గురయ్యారు. వెంటనే ఈ సమాచారాన్ని అటవీ శాఖ అధికారులకు తెలిపారు. గ్రామ సమీపంలో ఈ చిరుతపులి జింకపై దాడి చేసి ఉండవచ్చని గ్రామస్థులు అనుమానించారు. కొన్ని రోజుల క్రితం అదవి పందిపై కూడా దాడి జరిగిందని వారన్నారు. అటవీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఇర్ఫాన్ ఉద్దీన్ జింకపై దాడి చేసి చేసిన ప్రాంతానికి చేరుకొని పంచనామా నిర్వహించి ఏ జంతువు దాడి చేసిందో తర్వాత వెల్లడిస్తామని ఆయన అన్నారు. పశువైద్యాధికారి విఠల్‌చే జింక మృత దేహానికి పంచనామా నిర్వహించామ ని ఆయన అన్నారు. ఈ నివేదికను ఉన్నతాధికారికి పం పనున్నట్లు ఆయన అన్నారు. అనంతరం గ్రామస్థులు మాట్లాడుతూ తాము భయాందోళనకు గురవుతున్నార ని, అలాగే పంట చేలకు వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అటవీ అధికారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు.

భారత్‌లో మరో వ్యాక్సిన్‌కు అవకాశం

మోడెర్నా కోవిడ్ వ్యాక్సిన్ లాంచ్ చేసేందుకు టాటా ప్రయత్నాలు

ముంబై,జనవరి25(ఆర్ఎన్ఎ): భారతదేశంలో మరో వ్యాక్సిన్ వచ్చే అవకాశం ఉంది. దేశంలోకి మోడెర్నా కరోనావైరస్ టీకాను తీసుకువచ్చేందుకు టాటా గ్రూప్ ప్రయత్నాలు ప్రారంభించింది. దీనికి సంబంధించి మోడెర్నా సంస్థతో టాటా మెడికల్ అండ్ డయాగ్నస్టిక్స్ చర్చలు జరుపుతోందని తెలిసింది. ఇప్పటికే సీరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా, ఆక్స్‌ఫర్డ్, ఆస్ట్రాజెనికా సంస్థలు సంయుక్తంగా అభివృద్ధి చేసిన కోవిషీల్డ్, భారత్ బయోటెక్ టీకా కోవాగ్జిన్‌లను కేంద్రం అత్యవసర వినియోగం కింద పంపిణీ చేస్తోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే భారత్ మోడెర్నా టీకాకు క్లినికల్ ట్రయల్స్ నిర్వహించేందుకు టాటా మెడికల్ అండ్ డయాగ్నస్టిక్స్ ముందుకొచ్చినట్లు సమాచారం.

ఇందుకోసం కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సీఎస్ఐఆర్)తో జట్టుకట్టనుందని టాటా గ్రూప్ హెల్త్ కేర్‌కు సంబంధించిన వర్గాలు వెల్లడించాయి. అయితే, ఈ వార్తలపై మోడెర్నా కానీ, టాటా సంస్థల నుంచి కానీ అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. కాగా, నవంబర్ నెలలో విడుదలైన తుది దశ ప్రయోగ ఫలితాల్లో మోడెర్నా 94.1 శాతం సమర్థవంతమైందని వెల్లడైన విషయం తెలిసిందే. అలాగే, ప్రయోగాల సమయంలో తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తలేదని సంస్థ తెలిపింది. ఇప్పటికే ఈ టీకాను అమెరికా, ఐరోపా దేశాలు అనుమతించి పంపిణీ చేస్తున్నాయి. ఇప్పుడు టాటా గ్రూప్ హెల్త్ కేర్ వెంచర్ ప్రయత్నాలు ఫలిస్తే భారతదేశంలో కూడా కోవిషీల్డ్, కోవాగ్జిన్ తర్వాత మోడెర్నా కూడా అందుబాటులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు. ఫైజర్ వ్యాక్సిన్.. మైనస్ 70 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకంటే తక్కువ వద్ద ఉంచాలి, కానీ, మోడెర్నా టీకాను మాత్రం సాధారణ ఫ్రిజ్ ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేయవచ్చు, ఇది చల్లని గొలుసులు పరిమితం అయిన భారతదేశం వంటి పేద దేశాలకు మరింత అనుకూలంగా ఉంటుంది. స్థానికంగా బ్రాండ్ చేయబడిన కోవిషీల్డ్. ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ మొత్తం సామర్థ్యం విదేశాలలో చేసిన ట్రయల్స్ ఆధారంగా 70.42% అని భారతదేశ డ్రగ్స్ కంట్రోలర్ తెలిపింది, అయితే భారత్ బయోటెక్.. కోవాక్సిన్ ఆమోదం సమర్థత డేటా లేకపోవడం వల్ల విమర్శలను ఎదుర్కొంది.

చిన్నారి కుటుంబానికి పరామర్శ



రాజన్న సిరిసిల్లా, జనవరి 25 (నేటినిజం ప్రతినిధి):చందుర్తి మండలం ఆశిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన కొలిపాక విజ్ఞేశ్ రెడ్డి(8) సంవత్సరాలు అన్న చిన్నారి బాలుడు ప్రమాద వశాత్తు ఆదివారం మృతిచెందగా మృతుడి కుటుంబ సభ్యులను , సోమవారం టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి సోమవారం పరామర్శించారు, మనోహర్ రెడ్డి వెంట సర్పంచ్ లు అంచ సుమ శ్రీహరి రెడ్డి, అంజి బాబు, నాయకులు నలమాచు రవీందర్, కొలిపాక రాంరెడ్డి, ప్రతాప రెడ్డి, ఆకుల హన్మాండ్లు తదితరులు ఉన్నారు,

కవులు,కళాకారులు మౌనంగా ఉండరాదు

రసమయి బాలకిషన్ సంచలన వ్యాఖ్యలు

మహబూబాబాద్,జనవరి25 (ఆర్ఎన్ఎ): సమాజంలో కవులు, కళాకారులు మౌనంగా ఉండటం క్యాన్సర్ కంటే ప్రమాదకరమంటూ మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

సోమవారం మహబూబాబాద్‌లో ప్రముఖ కవి జయరాజు తల్లి సంతాప సభలో మాట్లాడిన ఆయన.. తాను అధికారపార్టీ ఎమ్మెల్యేగా ఉండటంతో తన సహజత్వాన్ని కోల్పోయానన్నారు.

ప్రస్తుతం తానో లిమిటెడ్ కంపెనీలో పని చేస్తున్నానంటూ సంచలనం సృష్టించారు. తాను ఏమీ మాట్లాడలేని పరిస్థితిలో ఉండటంతో చాలా మందికి దూరమయ్యానన్నారు. ఎమ్మెల్యే రసమయి వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయ్యాయి. ప్రభుత్వ పథకాలను, సీఎం కేసీఆర్‌ను ప్రశంసిస్తూ అసెంబ్లీలో సైతం తన పాటలతో దుమ్ములేపిన రసమయి.. ఇప్పుడిలా మాట్లాడటం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.

చాలా మందికి తాను దూరమయ్యారంటూ వ్యాఖ్యానించడం దేనికి సంకేతమన్న చర్చ జరుగుతోంది. ఎమ్మెల్యే రసమయి వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. ప్రభుత్వ పథకాలను, సీఎం కేసీఆర్‌ను ప్రశంసిస్తూ అసెంబ్లీలో సైతం తన పాటలతో దుమ్ములేపిన రసమయి.. ఇప్పుడిలా మాట్లాడటం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. చాలా మందికి తాను దూరమయ్యారంటూ వ్యాఖ్యానించడం దేనికి సంకేతమన్న చర్చ జరుగుతోంది.

కొలిక్కివచ్చిన 'పంచాయతీ'

రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు సీఎస్ లేఖ

ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు వెల్లడి

అమరావతి,జనవరి25 : ఆంధ్రప్రదేశ్ లో పంచాయతీ రాజ్ ఎన్నికలకు సంబంధించిన రగడ ఓ కొలిక్కి వచ్చింది. సుప్రీం కోర్ట్ తీర్పుతో ఎన్నికలకు సహకరించే విషయంపై కొద్దిసేపటి క్రితమే సీఎం వైఎస్ జగన్ అత్యవసర సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశం తరువాత ప్రభుత్వ సీఎస్ ఆదిత్యనాథ్ రాష్ట్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు లేఖలో పేర్కొన్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. గతేడాది మార్చిలో జరగాల్సిన పంచాయతీ ఎన్నికలు కరోనా లాక్ డౌన్ కారణంగా వాయిదా పడ్డాయి. కరోనా తగ్గిన తరువాత ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధం కాగా ప్రభుత్వం నుంచి అడ్డంకులు ఎదురయ్యాయి. రాష్ట్ర హైకోర్టుతో పాటుగా సుప్రీమ్ కోర్టు కూడా ఎన్నికలు నిర్వహించాలని తీర్పు ఇవ్వడంతో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం అయ్యింది.

2నుంచి జాతీయస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్

నిర్మల్,జనవరి25(ఆర్ఎన్ఎ): ఫిబ్రవరి 2వ తేది నుంచి ఖానాపూర్‌లో జాతీయ స్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఖానాపూర్ ఛాంపియన్స్ ట్రోఫీ పేరిట నిర్వహించనున్న ఈ టోర్నమెంట్‌లో పలు రాష్ట్రాల నుంచి క్రికెట్ జట్లు పాల్గొంటాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే జట్లు పిబ్రవరి 1వ తేదీ వరకు తమ పూర్తి వివరాలను నమోదు చేయించుకోవాలని తెలిపా రు. ఎంట్రీ ఫీజు రూ.3600 చెల్లించాల్సి ఉంటుందని, టోర్నీ విజేతగా నిలిచిన జట్టుకు నగదు బహుమతి రూ.లక్ష, ద్వితీయ బహుమతి రూ.50 వేలు, తృతీయ బహుమతి రూ.20 వేలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌తో పాటు మ్యాన్ ఆఫ్ ది సీరిస్ బహుమతులను సైతం అందజేయనున్నట్లు వారు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు నిర్వాహకులు నయూమ్‌ఖాన్ 9573 031991, ఇర్ఫాన్ డానిష్ 9676852218, నసీర్‌హైమద్ సెల్ నెం. 9494153 518 ద్వారా సంప్రదించాలని వారు పేర్కొన్నారు.

కుప్పకూలిన సూచీలు

భారీ నష్టాలతో ముగిసిన దేశీయ మార్కెట్లు

భారీగా పతనమైన రిలయన్స్ షేర్లు

ముంబై,జనవరి25(ఆర్ఎన్ఎ): దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం(జనవరి 25) భారీ లాభాల్లో ప్రారంభమై, నష్టాల్లోకి వెళ్లాయి. అతిపెద్ద వెయిటేజీ కలిగిన ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ మాత్రం భారీగా నష్టపోయింది. రిలయన్స్ నేడు దాదాపు 4.5 శాతం లేదా రూ.92 మేర క్షీణించి రూ.2,050 నుండి రూ.1958కి పడిపోయింది. బీఎస్ఈ ఆయిల్ అండ్ గ్యాస్ సెక్టార్ 2 శాతం మేర పడిపోయింది. నిఫ్టీ 14,400 పైకి చేరింది. బ్యాంకింగ్ స్టాక్స్